RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:86 SATURDAY ,SEPTEMBER 05,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :86 శనివారం, సెప్టెంబర్ 05, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## మద్దూరు మున్సిపల్ కేంద్రంలో రేవంత్ పర్యటన

- డిగ్రీ, గురుకుల భవన నిర్మాణాలను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు అందుబాటులోకి రావాలని ఆదేశం
- భూములిచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్న సీఎం

**తెలంగాణ పత్రిక:** తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ పరిధిలోని మద్దూరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో విచ్చేసిన ఆయన, మద్దూరులో రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గురుకుల భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న డిగ్రీ మిగతా2లో

## ఓటర్లకు బిగ్ రిలీఫ్




### జాబితా సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**తెలంగాణ పత్రిక హైదరాబాద్:** తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ గడువు పొడిగించే అవకాశం ఉంది. భారత ఎన్నికల సంఘం కనీసం మూడు వారాల పాటు గడువును పొడిగించేందుకు సిద్ధంగా ఉంది. ఓటర్లకు మరింత సమయం కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనను పరిశీలిస్తోంది. దీంతో తుది ఓటర్ల జాబితా ప్రచురణ నవంబర్ చివరి వారానికి వాయిదా పడే అవకాశం ఉంది, ఇది ఓటర్లకు పెద్ద ఉపశమనం. ఓటర్ల జాబితాపై 2లో



## జస్ట్ 4:30 గంటలే 1,170 కిలో మీటర్ల ప్రయాణం

### ఈ నగరాల మధ్య మరో హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్.!

**తెలంగాణ పత్రిక హైదరాబాద్:** ఢిల్లీ-పాట్నా మధ్య ప్రయాణించే వారికి కేంద్ర రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. ఈ రూట్‌లో దేశంలోనే రెండో హైస్పీడ్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌కు సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే 1170 కి.మీ. దూరాన్ని ప్రస్తుతం 12 గంటల నుండి కేవలం 4 గంటల 30 నిమిషాలకు తగ్గించనుంది. ఇది ప్రయాణికులకు చాలా వరకు సమయాన్ని ఆదా చేయనుంది. ఢిల్లీ- పాట్నా మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులకు కేంద్ర రైల్వే శాఖ అదిరిపోయే శుభవార్త చెప్పింది. ఎప్పుడూ ప్రయాణికులతో రద్దీగా ఉండే ఈ రూట్‌లో అత్యాధునిక హై-స్పీడ్ బుల్లెట్ ట్రైన్ నడిపేందుకు సన్నాహాలు చేస్తోంది రైల్వేశాఖ. ప్రస్తుతం ముంబై- మిగతా2లో



## టీనేజర్లే టార్గెట్‌గా నిషేధిత మందుల విక్రయాలు

### మెడికల్ షాప్‌లపై TG-SAFE ఉక్కుపాదం.!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో టీనేజర్లే టార్గెట్‌గా టాపెంటాడాల్ మందుల విక్రయిస్తున్న మెడికల్ షాప్‌లపై TG-SAFE అధికారులు ఉక్కుపాదం మోపారు. మేడ్చల్‌లోని ఓ మెడికల్ షాపులో వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్ముతున్న టాపెంటాడాల్‌ను స్వాధీనం చేసుకున్నారు. మిగతా2లో

## భూమికి బిగ్ వార్నింగ్

### 'సూపర్ స్ట్రాంగ్'గా ఎల్‌నినో! 2027 వరకు ముప్పేనా.?



**తెలంగాణ పత్రిక హైదరాబాద్:** ప్రపంచాన్ని ఎల్ నినో 'సూపర్ స్ట్రాంగ్'గా ప్రభావితం చేయనుంది. 2027 ఫిబ్రవరి వరకు తీవ్ర వాతావరణ మార్పులు, పెరిగిన ఉష్ణోగ్రతలు, కరువులు, వరదల ముప్పు ఉంటుందని WMO హెచ్చరించింది. 2026 చివరి నాటికి గరిష్ఠ స్థాయికి చేరుకుంటున్న ఎల్ నినో ప్రభావాలపై భారత్ అప్రమత్తమై, ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తోంది. ముప్పు తగ్గించుకునేందుకు తక్షణ చర్యలు అవశ్యం. ఔమీ సెప్టెంబర్ 3న విడుదల చేసిన తాజా El Nio/La Nia Update ప్రకారం.. ఎల్ నినో ఇప్పటికే బలంగా ఏర్పడింది. రానున్న నెలల్లో ఇది మరింత తీవ్రతరం అవుతూ 2026 చివరి నాటికి గరిష్ఠ స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. అయితే ఎల్ నినో పీక్ దశ ముగిసిన తర్వాత కూడా దాని వాతావరణ ప్రభావాలు 2027లోకి కొనసాగవచ్చని మిగతా2లో




## పార్టీ లైన్ దాటితే వేటు తప్పదు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**తెలంగాణ పత్రిక హైదరాబాద్:** మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమని, అయితే పార్టీ లైన్ దాటితే ఎంతటి వారికైనా వేటు తప్పదని టీపీసీసీ చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖ పలుమార్లు పార్టీ నియమావళిని ఉల్లంఘించి మాట్లాడారని పేర్కొన్నారు. గతంలో ఆమెపై ఫిర్యాదులు వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి మిగతా2లో



## 9 రోజుల పాటు చీకటిలోనే.. చివరకు ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు.. నేపాల్‌లో అద్భుతం.!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఊహించని ప్రకృతి విపత్తు.. చుట్టూ ఎటుచూసినా మట్టి, బండరాళ్లు.. బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన పరిస్థితి.. అయినా ప్రాణాలపై ఆశ వదులుకోలేదు. చివరకు దాదాపు తొమ్మిది రోజుల తర్వాత సొరంగం నుంచి ఇద్దరు కార్మికులు సజీవంగా బయటపడటంతో నేపాల్‌లో అద్భుత ఘటన చోటుచేసుకుంది. రసువా జిల్లాలోని అప్పర్ త్రిశూలి-3బీ జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్న ఇద్దరిని శుక్రవారం (సెప్టెంబర్ 04) నేపాల్ ఆర్మీ, ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ బృందాలు సురక్షితంగా బయటకు మిగతా12లో

## కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి తీసుకోం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కొండా సురేఖను బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకోబోమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ మారిన 9 మంది ఎమ్మెల్యేలలో ఒకరిద్దరిని తప్ప ఎవరినీ తిరిగి చేర్చుకోబోమని వెల్లడించారు. బీఆర్ఎస్‌లోకి వచ్చేందుకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దరఖాస్తు చేసినా తీసుకోబోమన్నారు. గతంలో ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి సోదరులు బీఆర్ఎస్‌లోకి వస్తామంటే తాము తీసుకోలేదని గుర్తుచేశారు. అలాగే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే ఆయన డబ్బులకు అమ్ముడుపోయినట్లేనని ఈ సందర్భంగా ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.

## పేదలకు గుడ్ న్యూస్



### ఇక 10 శాతం నూకలతో రేషన్ బియ్యం పంపిణీ

### స్టీమ్ రైస్ ఇచ్చేందుకు కూడా ప్రయత్నాలు

### క్యూఆర్ కోడ్‌తో బస్తాల సరఫరా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో సుమారు 4.35 కోట్ల మంది పేదలకు ప్రతి నెలా 2.31 లక్షల టన్నుల రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్క కిలో బియ్యానికి ప్రభుత్వానికి సగటున రూ.46 వరకు ఖర్చవుతోంది. 12లో

## ఈ పని చేస్తే రేషన్ కార్డు కట్



- ప్రభుత్వం ఇచ్చిన సన్నబియ్యాన్ని విక్రయిస్తే రేషన్ కార్డులు రద్దు చేస్తామని హెచ్చరిక
- అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వని సర్పంచుల పదవులు ప్రమాదంలో పడతాయని స్పష్టీకరణ
- పోడు భూముల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ
- కరువు సూచనల నేపథ్యంలో పామాయిల్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

2

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# ఓటర్లకు బిగ్ రిలీఫ్.. జాబితా సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం..!

తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ గడువు పొడిగించే అవకాశం ఉంది. భారత ఎన్నికల సంఘం కనీసం మూడు వారాల పాటు గడువును పొడిగించేందుకు సిద్ధంగా ఉంది. ఓటర్లకు మరింత సమయం కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనను పరిశీలిస్తోంది. దీంతో తుది ఓటర్ల జాబితా ప్రచురణ నవంబర్ చివరి వారానికి వాయిదా పడే అవకాశం ఉంది, ఇది ఓటర్లకు పెద్ద ఉపశమనం.ఓటర్ల జాబితాపై జుజ కీలక నిర్ణయం తీసుకునే ఛాన్స్..! తెలంగాణలో కొనసాగుతున్న ఓటర్ల జాబితాల ప్రక్రియకు గడువు పొడిగించే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుత షెడ్యూల్‌ను కనీసం మూడు వారాల పాటు పొడిగించేందుకు భారత ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నట్లు తెలంగాణ ముఖ్య ఎన్నికల కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.జుజకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ ప్రక్రియకు అదనపు సమయం ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జుజ×కి లేఖ రాసింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి.. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు లేఖ రాస్తూ, ఓటర్ల నుంచి వాదనలు, అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రస్తుతంగా ఉన్న గడువు సరిపోదని పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు తమ వాదనలు వినిపించేందుకు, అవసరమైన పత్రాలను సమర్పించేందుకు మరింత సమయం అవసరమని ప్రభుత్వం పేర్కొన్నారు. ప్రభుత్వం మరో నాలుగు వారాల పాటు గడువు పొడిగించాలని కోరినప్పటికీ.. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం కనీసం మూడు వారాల పొడిగింపుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రస్తుత షెడ్యూల్ ఏంటి?**

ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలను సెప్టెంబర్ 16 వరకు స్వీకరిస్తారు. అనంతరం నోటీసుల జారీ, విచారణ, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ అక్టోబర్ 15 వరకు కొనసాగుతుంది. చివరగా అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా ప్రచురించాల్సి ఉంది. అయితే గడువు పొడిగిస్తే ఈ తేదీలన్నీ మారే అవకాశం ఉంది. తాజా ప్రతిపాదన ప్రకారం తుది ఓటర్ల జాబితా నవంబర్ చివరి వారంలో వెలువడే అవకాశం ఉందని ఎన్నికల వర్గాలు చెబుతున్నాయివిచారణలను వేగవంతం చేయాలని ఆదేశాలు మరోవైపు లో భాగంగా జారీ చేసిన నోటీసులపై విచారణ, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (జజూా) సి. సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కీసర మండలం నర్సంపల్లి, మేడ్చల్ మండలం మునీరాబాద్, దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లిలో నిర్వహించిన విచారణలను ఆయన పరిశీలించారు. అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరితో కలిసి ఈ ప్రక్రియను సమీక్షించారు.

**రికార్డుల ధ్రువీకరణపై ఫోకస్**

మ్యాపింగ్ కాని ఓటర్లు, ఓటరు కార్డుల్లో వ్యత్యాసాలు లేదా అసాధారణతలు ఉన్నట్లు గుర్తించిన కేసుల్లో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు విచారణకు హాజరైన తర్వాత, వారు సమర్పించే సహాయక పత్రాలను నిబంధనల ప్రకారం ధ్రువీకరించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ా×= గడువు పొడిగింపుపై జుజ× అధికారిక ఉత్తర్వులు వెలువడిన తర్వాతే తుది తేదీలపై స్పష్టత రానుంది. ఒకవేళ పొడిగింపు అమల్లోకి వస్తే తెలంగాణలో తుది ఓటర్ల జాబితా అక్టోబర్ నుంచి నవంబర్ చివరి వారానికి మారే అవకాశం ఉంది.

# జస్ట్ 4:30 గంటలే 1,170 కిలో మీటర్ల ప్రయాణం..

ప్రస్తుతం ముంబై-అహ్మదాబాద్ మధ్య నిర్మిస్తున్న తొలి బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ పూర్తైన వెంటనే దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన తదుపరి హై-స్పీడ్ కారిడార్‌గా ఢిల్లీ-పాట్నా మార్గం నిలవనుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారుప్రస్తుతం ఢిల్లీ నుంచి పాట్నాకు ట్రైన్‌లో వెళ్లాలంటే సుమారు 12 గంటల కంటే ఎక్కువ సమయమే పడుతోంది. దీంతో ప్రయాణికులు దాదాపు సగం రోజులు ఇక్కడే గడిచిపోతుంది. అయితే, ఇప్పుడు కొత్తగా నిర్మించబోయే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ గనుక పూర్తయితే ఈ 1,170 కిలోమీటర్ల ఈ దూరాన్ని కేవలం 4 గంటల 30 నిమిషాల్లోనే చేరుకోవచ్చని అధికారులు అంచనా వేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా నార్త్ ఇండియాలో కీలక చారిత్రక, పారిశ్రామిక నగరాల మధ్య ప్రయాణ సమయం చాలా వరకు తగ్గనుందిమన స్టేషన్ వారిగా ఈ ట్రైన్ జర్నీ సమయాన్ని అంచా వేస్తే.. ఢిల్లీలో స్టార్ట్ అయిన ఈ ట్రైన్ ఆగ్రా చేరుకోవడానికి 58 నిమిషాలు పడుతుంది. అదే కాన్పూర్‌కు 1 గంట 50 నిమిషాల్లో చేరుకుంటుంది. ఇక లక్నోకు 2 గంటల 12 నిమిషాల్లో రీచ్ అవుతుంది. ప్రయాగ్‌రాజ్ చేరుకోవడానికి 3 గంటలు సమయం పడుతుంది. వారణాసి వచ్చేసరికి 3 గంటల 33 నిమిషాలు అవుతుంది. ఇక చివరి స్టేషనైనా పాట్నాకు చేరుకోవడానికి 4 గంటల 30 నిమిషాలు సమయం పడుతుంది.అయితే ఈ రూట్‌లో బుల్లెట్ ట్రైన్ ఎప్పటిలోపు పూర్తి అవుతుందనే మాత్రం ఇంకా క్లారిటీ లేదు. ప్రస్తుతం ఈ మెగా ప్రాజెక్ట్ ప్రాథమిక ప్రణాళిక, సర్వే దశల్లో ఉందని.. సమగ్ర మార్గ నిర్ధారణ, డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్, భూసేకరణ ప్రక్రియలు పూర్తి కాగానే అధికారిక నిర్మాణ షెడ్యూల్‌ను అధికారులు రిలీజ్ చేయనున్నట్టు తెలుస్తోంది. అన్నీ అనుకున్న టైంకి పూర్తయితే ముంబై-అహ్మదాబాద్ ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు కూడా స్టార్ట్ చేసే అవకాశం ఉంది.

# టీనేజర్లే టార్గెట్‌గా నిషేదిత మందుల విక్రయాలు..

రికార్డులు లేకపోవడం, నిబంధనలు ఉల్లంఘిం చడంతో అధికారులు తదుపరి దర్యాప్తు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి మందులు విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని మెడికల్ షాపులను హెచ్చరించారు టీనేజర్లను టార్గెట్ చేసుకుని అలవాటు చేసే మందులను అక్రమంగా విక్రయిస్తున్నారన్న సమాచా రంతో తెలంగాణ ఫుడ్, ఎసెన్షియల్ డ్రగ్స్ స్టాండర్డ్స్ అథారిటీ, ఈగల్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా గాజులరామారంలోని ఓ మెడికల్ షాపులో గురు వారం నిర్వహించిన తనిఖీల్లో టాపెంటాడాల్ మాత్రల నిల్వలను అధికారులు స్వాధీనం చేసుకున్నా రు. గాజులరామారంలో ఉన్న మనా ఫార్మసీ అండ్ జనరల్ స్టోర్ నిర్వాహకుడు పరిసర ప్రాంతాల్లోని టీనేజర్లకు అలవాటు చేసే డ్రగ్‌గా పేరున్న టాపెంటాడాల్‌ను విక్రయిస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీంతో ఈగల్ ఫోర్స్ అధికా రులు సంయుక్తంగా మెడికల్ షాపుపై దాడి చేసి తనిఖీలు చేపట్టారుతనిఖీల్లో వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుం డానే టాపెంటాడాల్ మాత్రలను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా మందుల విక్రయాలకు సంబంధించిన బిల్లులు ఇవ్వకుండా లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. షెడ్యూల్ ఎ1 మందుల విక్రయాలను తప్పనిసరిగా నమోదు చేయాల్సిన రిజిస్టర్‌లోనూ ఎలాంటి వివరాలు నమోదు చేయలేదని తేలింది. దీంతో అధికారులు ఝజూవత్ఝనశీశ్రీ 100 ఎన్త్ర మాత్రలతో పాటు వాటి కొనుగోలు ఇన్వాయిస్‌లు, సేల్స్ బిల్ బుక్స్, రిజిస్టర్లను స్వాధీనం చేసుకున్నారు. వీటిని తదుపరి దర్యాప్తులో పరిశీలించనున్నారు.టాపెంటాడాల్ ఒక ఓపియాయిడ్ నొప్పి నివారణ మందు. మోస్తరు నుంచి తీవ్రమైన నొప్పి చికిత్సలో వైద్యుల సూచన మేరకు దీనిని ఉపయోగిస్తారు. అయితే ఇది అలవా టు పడే అవకాశం ఉన్న మందు కావడంతో షెడ్యూల్ ఎ1 డ్రగ్‌గా వర్గీకరించారు. చెల్లుబాటు అయ్యే వైద్య ప్రిస్క్రిప్షన్ ఉన్నప్పుడే దీనిని విక్రయించాల్సి ఉంటుంది. మెడికల్ షాపులో స్వాధీనం చేసుకున్న మందులు, రికార్డుల ఆధారంగా TG-SAFE అధికారులు తదుపరి దర్యాప్తు చేపట్టనున్నారు. నిబంధనలను ఉల్లంఘించి మందులను విక్రయించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అలవాటు చేసే మందులు, ప్రిస్క్రిప్షన్ అవసరమైన ఔషధాలను అక్రమంగా మళ్లించడం లేదా విచ్చలవిడిగా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని TG-SAFE మెడికల్ షాపులను హెచ్చరించింది.

## భూమికి బిగ్ వార్నింగ్.. 'సూపర్ స్ట్రాంగ్'గా ఎల్‌నినో! 2027 వరకు ముప్పేనా.?

ముప్పు తగ్గించుకునేందుకు తక్షణ చర్యలు అవశ్యం.ఔమీా సెప్టెంబర్ 3న విడుదల చేసిన తాజా జు శ్రీ చీఱశీ/ఝ చీఱు ఖజూఝ్‌వ ప్రకారం.. ఎల్ నినో ఇప్పటికే బలంగా ఏర్పడింది. రానున్న నెలల్లో ఇది మరింత తీవ్రతరం అవుతూ 2026 చివరి నాటికి గరిష్ఠ స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. అయితే ఎల్ నినో పీక్ దశ ముగిసిన తర్వాత కూడా దాని వాతావరణ ప్రభావాలు 2027లోకి కొనసాగవచ్చని ఔమీా పేర్కొంది.పసిఫిక్ సముద్రంలో అసాధారణ వేడి ఎల్ నినోకు ప్రధాన కారణమైన ఉష్ణమండల పసిఫిక్ సముద్ర జలాలు అసాధారణంగా వేడెక్కుతున్నాయి. మధ్య, తూర్పు భూమధ్యరేఖా పసిఫిక్ ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే గణనీయంగా ఎక్కువగా నమోదవుతున్నాయి. ఔమీా వివరాల ప్రకారం.. జూలైలో చీఱశీ 3.4 ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే సుమారు 2శీజ అధికంగా ఉండగా, జూలై చివరి నుంచి ఆగస్టు మధ్య వారాల్లో ఈ వ్యత్యాసం సుమారు o2.2శీజ నుంచి o2.6శీజ వరకు పెరిగింది. సముద్రం అడుగుభాగంలో కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే 8శీజకుపైగా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా భారీ మార్పులు? ఎల్ నినో బలపడితే ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో వర్షపాతం, ఉష్ణోగ్రతలు, గాలుల సరళిలో మార్పులు సంభవించే అవకాశం ఉంటుంది. ఫలితంగా కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలు వచ్చే ప్రమాదం పెరగొచ్చు. మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావం, కరువు పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంది. అదే సమయంలో తీవ్రమైన వేడిగాలులు, హీట్‌వేవ్స్ ముప్పు కూడా పెరగవచ్చని ఔమీా హెచ్చరించింది. అయితే ఎల్ నినో తీవ్రత ఎక్కువగా ఉందంటే ప్రతి దేశంలోనూ ఒకే తరహా ప్రభావం ఉంటుందని అర్థం కాదని సంస్థ స్పష్టం చేసింది. ప్రాంతం, కాలం, ఇతర సముద్ర వాతావరణ పరిస్థితుల ఆధారంగా ప్రభావాలు మారుతాయని తెలిపింది.

**ఇండియన్ ఓషన్‌లోనూ కీలక పరిణామం**

ఎల్ నినోతో పాటు Positive Indian Ocean Dipole (IOD) కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఔమీా అంచనా వేసింది. సెప్టెంబర్--నవంబర్ 2026 కాలానికి IOD సగటు విలువ సుమారు o0.9శీజగా ఉండొచ్చని తాజా అంచనాలు చెబుతున్నాయి. ఎల్ నినో, ×ూణతో పాటు ఇతర సముద్ర పరిస్థితులు కలిసి వివిధ ప్రాంతాల్లో వర్షపాతం, ఉష్ణోగ్రతలపై ప్రభావం చూపవచ్చని ఔమీా పేర్కొంది.

**రికార్డు వేడికి మరో ముప్పు**

బలమైన ఎల్ నినో ప్రపంచ ఉష్ణోగ్రతలను కూడా మరింత పెంచే అవకాశం ఉంది. 2023--24లో వచ్చిన బలమైన ఎల్ నినో 2024 అత్యంత వేడి సంవత్సరంగా నిలవడానికి దోహదపడిందని ఔమీా గుర్తుచేసింది. ప్రస్తుత ఎల్ నినో మరింత బలపడుతున్న నేపథ్యంలో రాబోయే నెలల్లో ప్రపంచ ఉష్ణోగ్రతలను నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

**భారత్ కూడా అప్రమత్తం!**

ఎల్ నినో ప్రభావాలపై భారత్ కూడా ముందస్తు సన్నద్ధతను ప్రారంభించింది. ఔమీా ప్రకారం వ్యవసాయం, ఆరోగ్యం, నీరు, విద్యుత్, ఆర్థిక రంగాలకు సంబంధించిన కేంద్ర సంస్థలతో భారత్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించింది. ఎల్ నినో కారణంగా వర్షపాతం లేదా ఉష్ణోగ్రతల్లో మార్పులు వస్తే వ్యవసాయం, నీటి వనరులు, ఆరోగ్య రంగాలపై ప్రభావం పడే అవకాశం ఉండటంతో ముందస్తు ప్రణాళికలు కీలకంగా మారాయి

**మన కళ్ల ముందే బలపడుతోంది..!**

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ ఈ పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్ నినో "మన కళ్ల ముందే అతిపెద్దదిగా మారుతోంది" అని పేర్కొంటూ.. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు, ప్రపంచ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, ప్రపంచం తీవ్రమైన వాతావరణ పరిస్థితుల ప్రమాదకర దశలో ఉందని హెచ్చరించారు. అయితే ఎల్ నినో అంటే తప్పనిసరిగా విపత్తే కాదని ఔమీా చెబుతోంది. ముందస్తు అంచనాలు, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, విపత్తు నిర్వహణ చర్యలు, వ్యవసాయ-నీటి వనరుల ప్రణాళికలతో నష్టాన్ని తగ్గించే అవకాశం ఉందని పేర్కొంది. మొత్తంగా.. 2026 చివర్లో ఎల్ నినో తీవ్ర స్థాయికి చేరి, 2027 ప్రారంభం వరకు కొనసాగే అవకాశం ఉండటంతో ప్రపంచ దేశాలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

## మద్దూరు మున్సిపల్ కేంద్రంలో రేవంత్ పర్యటన

నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాల భవనాన్ని మార్చి నెలలోగా వేగవంతంగా పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు తరగతులు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాల పురోగతిని పరిశీలించిన రేవంత్ రెడ్డి... కళాశాల ప్రాంగణాన్ని మరింత విశాలంగా తీర్చిదిద్దేందుకు పక్కనే ఉన్న స్థలాన్ని వెంటనే సర్వే చేసి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకను ఆదేశించారు. ఇదే సమయంలో గురుకుల భవన నిర్మాణానికి తమ అమూల్యమైన సొంత భూములను ఉచితంగా అందించిన దాతల ఉదారతను అభినందిస్తూ, వారికి వెంటనే 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.

## పార్టీ లైన్ దాటితే వేటు తప్పదు
## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖ పలుమార్లు పార్టీ నియమావళిని ఉల్లంఘించి మాట్లాడారని పేర్కొన్నారు. గతంలో ఆమెపై ఫిర్యాదులు వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి సమస్యను పరిష్కరించానని, అయితే ఈసారి పరిస్థితి తన చేతుల్లో లేదని స్పష్టం చేశారు. కొండా సురేఖ కుమార్తె సుశ్మిత సీఎం రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను సురేఖ ఖండించి ఉండాల్సిందని మహేష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. అలా ఖండించకపోవడం వల్లే ఏఐసీసీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిందని తెలిపారు. అయితే ఇప్పటికీ కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని తాము కోరుకుంటున్నట్లు చెప్పారు. తనను క్యాబినెట్ నుంచి తొలగించాలని హైకమాండ్‌ను సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేశారంటూ కొండా సురేఖ చేసిన ఆరోపణలను మహేష్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం ముఖ్యమంత్రికి లేదని వివరణ ఇచ్చారు. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే కఠిన చర్యలు తీసుకోవాల్సి వచ్చిందన్నారు. నేతలకు ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఉంటే మాట్లాడేందుకు పార్టీ వేదికలు అందుబాటులో ఉన్నాయని, అలా కాకుండా బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని హెచ్చరించారు. మంత్రిమండలి నుంచి కొండా సురేఖ తొలగింపు ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలోకి వెళ్లడంతో, పీసీసీ నివేదిక మరియు సీఎం అభిప్రాయాలను పరిశీలించిన అధిష్టానం సురేఖ బర్తరఫ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హైకమాండ్ ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌కు సిఫార్సు చేయగా, గవర్నర్ ఆమెను మంత్రివర్గం నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## ఈ పని చేస్తే రేషన్ కార్డు కట్..



ప్రభుత్వం సంక్షేమ పథకాల కింద అందిస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు అక్రమంగా అమ్ముకుంటే వారి రేషన్ కార్డులను రద్దు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా హెచ్చరించారు. పేదల ఆకలి తీర్చడానికి ఉద్దేశించిన బియ్యాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పూతాని తండాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి ప్రసంగించారు. కొంతమంది లబ్ధిదారులు ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యాన్ని బయట అమ్ముకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని మంత్రి తెలిపారు. ఇది చాలా తప్పుడు పద్ధతని, పేదల కోసం ఉద్దేశించిన పథకాలను దుర్వినియోగం చేయవద్దని హితవు పలికారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి, వారి రేషన్ కార్డులను రద్దు చేయడానికి కూడా వెనుకాడబోమని తేల్చి చెప్పారు. ఇక, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి, ముఖ్యంగా గుడిసెల్లో నివసించే వారికి తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ఇళ్ల కేటాయింపులో పార్టీలకు అతీతంగా పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకోవాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సర్పంచులు తమ పదవులు కోల్పోవాల్సి వస్తుందని గట్టిగా హెచ్చరించారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదై పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని, తీవ్ర కరువు పరిస్థితులు ఎదురుకావచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తుమ్మల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పామాయిల్ పంట సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. పామాయిల్ సాగు చేసేవారికి అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని భరోసా ఇచ్చారు. రైతులకు భరోసా కల్పిస్తూ, రఘునాథపాలెం మండలానికి శుక్రవారం రాత్రికే సాగునీటిని విడుదల చేస్తున్నామని, రైతులు మరుసటి రోజు మోటార్లు ఆన్ చేసుకోవచ్చని తెలిపారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఉన్నవారికి బోరుబావుల అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న పోడు భూముల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల గురించి ప్రస్తావిస్తూ, మండలంలో రూ.75 కోట్లతో 200 డంపర్ రోడ్లతో పాటు పొలాలకు వెళ్లే దారులను నిర్మిస్తామని ప్రకటించారు. విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ఆయన, త్వరలోనే ఒక స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 4:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం కాల్వపెల్లి తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు, మహిళల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరలు ధరించిన మహిళలతో కలిసి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం కాల్వపెల్లి తండాలోని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే బిఎల్ఆర్ పంపిణీ చేశారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ అందించే నిత్యావసర సరుకులు, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

-మల్లికార్జున్ ఖర్గే ని అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

-కుల వివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ పోరాడుతోంది

-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, సెప్టెంబర్ 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పై కుల వివక్షకు పాల్పడిన ఘటనను ప్రశ్నించిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిజాంసాగర్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు , మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. దేశంలో కుల వివక్షకు, అంటరానితనానికి, మనిషిని మనిషిగా తక్కువ చేసి చూసే విధానాలకు స్థానం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న సభా ప్రాంగణాన్ని గంగా జలాలతో శుద్ధి చేశారంటూ వచ్చిన ఘటన తీవ్రంగా ఖండించదగినదని అన్నారు. ఖర్గే ఒక దళిత నాయకుడు కావడం వల్ల ఆయన పాల్గొన్న ప్రదేశాన్ని శుద్ధి చేయాల్సిన పరిస్థితి వచ్చిందని భావించడం అత్యంత దురదృష్టకరం. ఇది కేవలం ఖర్గే గారిని అవమానించడం కాదు రాజ్యాంగాన్ని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అవమానించడమే అని షబ్బీర్ అలీ అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ పోరాటం చేస్తూనే ఉందని, భవిష్యత్తులో కూడా అదే స్ఫూర్తితో పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కులం మనిషి పుట్టుకను నిర్ణయించవచ్చు కానీ అతని గౌరవాన్ని నిర్ణయించదు. ప్రతి భారతీయుడికి ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఉంది. రాజ్యాంగం ఇచ్చిన సమానత్వాన్ని ఎవరూ కాలరాయలేరుఅని అన్నారు. ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న రాహుల్



గాంధీ గొంతును అక్రమ కేసులతో అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని షబ్బీర్ అలీ ఆరోపించారు. ప్రజల తరపున ప్రశ్నించడం రాహుల్ గాంధీ హక్కు. ప్రశ్నించే గొంతును కేసులతో భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరింత బలంగా ప్రజల మధ్య నిలబడతారు. రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలిఅని డిమాండ్ చేశారు. ఖర్గే గారిని అవమానించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కేసీఆర్ ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేయాలి

-షబ్బీర్ అలీ

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. ప్రజల కోసం పనిచేయని నాయకుడికి ప్రతిపక్ష నాయకుడి పదవి ఎందుకు? ప్రజల సమస్యలను పట్టించుకోని కేసీఆర్ వెంటనే ప్రతిపక్ష నాయకుడి పదవికి రాజీనామా చేయాలిఅని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. కామారెడ్డి ప్రజలను కేసీఆర్ క్షమాపణ కోరాలని అన్నారు. కామారెడ్డి నుంచి పోటీ చేసిన కేసీఆర్ ఈ ప్రాంత ప్రజలకు ఏం చేశారు వారి సమస్యల గురించి అసెంబ్లీలో ఏం మాట్లాడారు ప్రజలకు చెప్పాలి. వరదలు, భారీ వర్షాలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయిన సమయంలో బాధితులను పరామర్శించడానికి కూడా కేసీఆర్ రాలేదు. కేటీఆర్ రాలేదు. బీఆర్ఎస్ నాయకత్వం ప్రజల పక్కన నిలబడలేదు అని విమర్శించారు. బీఆర్ ఎస్ పార్టీకి భారీగా నిధులు ఉన్నాయని చెబుతున్నప్పటికీ, కామారెడ్డి ప్రజలకు కనీస సహాయం కూడా చేయలేదని ఆరోపించారు.బీఆర్ఎస్ ఖాతాలో వందల కోట్ల రూపాయల నిధులు ఉన్నాయని చెబుతున్నారు. కామారెడ్డిలో పోటీ చేసిన కేసీఆర్ ఆ నిధుల నుంచి ఈ ప్రాంత ప్రజలకు ఎంత సహాయం చేశారు? ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? ప్రజలు దీనిపై సమాధానం కోరుతున్నారుఅని షబ్బీర్ అలీ ప్రశ్నించారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధంతెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని షబ్బీర్ అలీ అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏమి చేసింది? కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో ఏమి చేసింది? ప్రజల ముందే చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనను, కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యం, రైతులు, మహిళలు, యువత, పేదల సంక్షేమం వంటి అన్ని అంశాల్లో పోల్చుకుందాంఅని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులకు మద్దతు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, స్మార్ట్ రేషన్ కార్డులు, విద్యా సంస్థల అభివృద్ధి, ఆరోగ్య రంగంలో మౌలిక వసతుల బలోపేతం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మా లక్ష్యం అని షబ్బీర్ అలీ అన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్, పీసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వ్యవసాయ సహకార సంఘాలచైర్మన్లు గూడెం శ్రీనివాస్ రెడ్డి, అంతంపల్లి సుధాకర్ రెడ్డి, భీమ్ రెడ్డి, నవసిలాల్ నాయక్ , అనంత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు నరేందర్ రెడ్డి, పాత రాజు, అంకం కృష్ణారావు, ఆశబోయిన శ్రీనివాస్ , రాజా గౌడ్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, చీూఖ× నాయకులు, మహిళా కాంగ్రెస్, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ముగ్గురు పిల్లలతో ఆత్మహత్యాయత్నం

-కాపాడిన పోలీసులు

కామారెడ్డి, సెప్టెంబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మద్యంమత్తులో ఓ వ్యక్తి టాటా ఏస్ వాహనంలో ముగ్గురు పిల్లలను తీసుకుని ఆత్మహత్య చేసుకుంటానని బయలుదే రాడు. సమాచారం అందుకుని అప్రమత్త మైన పోలీసులు అతన్ని అడ్డుకుని నలు గురి ప్రాణాలను కాపాడారు. గురువారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనకు సంబం ధించిన వివరాలిలా ఉన్నాయి. నిజామా బాద్ జిల్లా కమ్మర్‌పల్లికి చెందిన చిత్తరి రాజు ప్రస్తుతం లింగంపేటలో నివాసం ఉంటూ పాత ఇనుప సామాను వ్యాపారం చేసుకుంటున్నాడు. గురువారం అర్ధరాత్రి మద్యం సేవించిన రాజు భార్యతో గొడవపడి ఆవేశంలో తన ముగ్గురు పిల్లలను వెంటబెట్టుకుని చనిపోతానంటూ టాటా ఏస్ వాహనంలో ఇంటి నుంచి బయలుదేరాడు. ఈ విషయాన్ని గుర్తించిన లింగంపేట బ్లూకోట్స్ సిబ్బంది వెంటనే స్పందించి పోలీస్ కంట్రోల్ రూమ్కు సమాచారం అందించారు. పీసీఆర్ ద్వారా సదాశివనగర్ పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారం చేరగానే ఏఎస్సై జగదీష్ వెంటనే అప్రమత్తమై ప్రధాన రహదారులపై గాలింపు చేపట్టారు. వేగంగా వెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని గుర్తించి నిలిపివేసి పరిశీలించగా అందులో రాజు తన ముగ్గురు పిల్లలతో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే లింగంపేట పెట్రోలింగ్ సిబ్బంది కూడా అక్కడికి చేరుకుని రాజుకు కౌన్సెలింగ్ ఇచ్చి పిల్లలతో సహా అందరినీ క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. సదాశివనగర్ పెట్రోలింగ్ సిబ్బంది సమన్వయంతో సకాలంలో స్పందించడం వల్ల నలుగురి ప్రాణాలకు ముప్పు తప్పింది. సిబ్బంది చూపిన చొరవ, అప్రమత్తత, బాధ్యతాయుతమైన విషయంగా అందరు భావిస్తున్నారు.

# స్మార్ట్ కార్డుల అందజేసిన సర్పంచ్



ముధోల్:04సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని రేషన్ షాప్ 06 లో సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్ స్మార్ట్ కార్డులను శుక్రవారం లబ్ది దారులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డుల తో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల వివరాలను సులభంగా పొందవచ్చు న్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. నిరంతరం గా రేషన్ కార్డుల ప్రక్రియ కొనసాగ తుందని మీ సేవలో దరఖాస్తులను చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో రేషన్ డీలర్లు ఏనుపోతుల శంకర్, భోజరామ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో శ్రీకృష్ణ అష్టమి వేడుకలు



జగిత్యాల సెప్టెంబర్ 04 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తారక రామానగర్ అంగన్వాడి కేంద్రంలో శ్రీకృష్ణ అష్టమి వేడుకలు పిల్లలతో పండగ నిర్వహించనైనది. ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నారులు చిన్న కృష్ణులు రాధ గోపిక వేషధారలతో వేసి ముచ్చటగా తయారుఅయి అంగన్వాడి కేంద్రంలో పండగ వాతావరణం కనిపించింది తర్వాత అంగన్వాడి కేంద్రానికి ప్రీ స్కూల్ నూతనంగా నమోదు అయితున్న చిన్నారి కబ్లే షణ్ముఖి చిన్నారికి అక్షరాభ్యాసం చేయడం జరిగింది.అనంతరం పిల్లలకు స్వీట్లు పంపిణీ చేయనైనది. అంగన్వాడి టీచర్ వనిత ఆయా మౌనిక మరియు తల్లులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

# జుక్కల్ సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి

-బస్సు డ్రైవర్ మృతి తీవ్రంగా కలిచివేసింది క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

కామారెడ్డి సెప్టెంబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాజుక్కల్ ఎక్స్ రోడ్ దాటి బిచ్కుంద సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్-1 డిపోకు చెందిన బస్సు నంబర్ ఖా340030 (ఎక్స్‌ప్రెస్), సర్వీస్ నంబర్ దీజఖ3, హైదరాబాద్ నుంచి బిచ్కుంద వెళ్తుండగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో బిచ్కుంద సమీపంలో రోడ్డు పక్కన ఉన్న డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ప్రమాద ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఎండీ, జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుతం పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో బస్సు డ్రైవర్ అంజనేయులు బస్సు కింద చిక్కుకుని మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బస్సులో మొత్తం 13 మంది ప్రయాణికులు ఉన్నారని, వారందరూ సురక్షితంగా బయటపడ్డప్పటికీ కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు. గాయపడిన ప్రయాణికులను అంబులెన్స్‌ల ద్వారా సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం, మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైన అన్ని వైద్య సహాయ చర్యలను తక్షణమే చేపట్టాలని సూచించారు. అలాగే, ఆర్ఎం నేతృత్వంలో అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించాలని, బాధితులకు అవసరమైన అన్ని విధాలుగా అండగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పూర్తి వివరాలను తెలుసుకుని, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

# గురువు ఎలా ఉండాలి ఉత్తమ గురువుఅనిఎవ రిని పిలుస్తారు

**-లెక్చరర్ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి .సెప్టెంబర్ 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



గురువుగొప్పతనంమహాభారతం అరణ్యపర్వంలోని యక్ష ప్రశ్నల ఇతివృత్తంలోని అంశం యక్షుడుమ నిషిఎలాఅవుతాడు అని ధర్మరాజు నుప్రశ్నిస్తాడు అప్పుడుధర్మరాజు అధ్యాయనం వల్ల గురువు ద్వారా అని బదులిస్తాడు గురువుకున్న శక్తి అంతటి గొప్పది అధర్వణ వేద సంప్రదాయం ప్రకారం చదువు ప్రారంభించే ముందు శిష్యులు మొదటగా ఇష్టదేవత ప్రార్ధన చేస్తాడు ఆ తర్వాత స్వస్తినో బృహస్పతి ర్ధదాదు అని గురు వును స్మరిస్తాడుగురువు ఎలా ఉండాలంటేఒక గురువు ఎలా ఉండాలో భారతీయ సనాతన ధర్మం స్పష్టంగా సూచించింది గురువుకు ఉండవలసిన లక్షణాలు గురువు గొప్పతనం గురించి స్కంద పురాణంలో వివరించారు ఈ పురాణంలోని ఉమామహేశ్వర సంవాదం గురుగీతగా ప్రసిద్ధి పొందింది ఇందులో గురువు అని ఎవరిని పిలవాలిఆయనఅవసరమేమిటి శిష్యుడు ఎలా ఉండాలి తదితర ఎన్నో విషయాల్ని పరమేశ్వరుడు పార్వతి దేవికి స్వయంగా వివరిస్తాడుగురువు శాంతంగా ఉండాలిమంచివేషం డ్రెస్సింగ్ ధరించాలి సదాచారం ప్రవర్తన పాటించాలిమంచిబుద్ధిమంత్ర తంత్రాలపాఠ్యాంశాలుగాచెప్పు కోవచ్చు పై చక్కని అభినవేశం ఉండాలి నిగ్రహ అనుగ్రహ సా మర్ధ్యాలు కలిగి ఉండాలి ఈ ఈ లక్షణాలన్నీ గురువుకు ఉండాలనిపరమేశ్వరుడుచెప్తాడుప్రస్తుతసమాజానికి కా వాల్సిన గురువు ఇలాంటి వాడేచాణక్యుడుచేతిలోరూపొదిద్దుకున్న శిల్పం చంద్రగుప్త మౌర్యుడు సమర్థ రామదాసు తయారు చేసిన వీర ఖడ్గం శివాజీరామకృష్ణపరమాంసంధించిన ఆధ్యాత్మిక శిఖరం వివేకాన ందుడు భారతీయ గురుశిష్యశక్తికివీళ్ళుఉదాహరణలు మాత్రమే ఆది దేవుడితో మొదలైన గురుపరంపర్య వేద వ్యాసుడితో సుసంపన్నమైంది భారతీయ సంస్కృతిలో నేటికీ అది కొనసాగుతూనే ఉంది సనాతన ధర్మాన్నిపరంపరంగా పరిరక్షిస్తున్న ఆ గురుదే వు లను స్మరించుకు ంటూ నేటి పిల్లలను పావన నవజీవన బృందావననిర్మాత లుగారాబోవు తరందూతలుగాతీర్చిదిద్దడానికిఘనమైనఅడుగులువేయాలనికోరుకుం టూ గురువు లందరికీవందనంఅభినందనం.

# నేడు ముగియనున్న అఖండ శివ నామ తాళ సప్తాహ

**- వేలాదిగా తరలిరానున్న భక్తులు..**

**- ఏర్పాట్లు చేయనున్న గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు..**

పాపన్నపేట, సెప్టెంబర్ 04:(తెలంగాణ పత్రిక)

మండలం పరిధిలోని కుర్తివాడ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో నిర్వహించే అఖండ శివనామ సప్తాహ కార్యక్రమం ఈ సంవత్సరం గత ఆదివారం ప్రారంభమైన ఇట్టి కార్యక్రమం ఏడు రోజులపాటు భక్తి శ్రద్ధలతో దిగ్విజయముగా కొనసాగుతున్న ఓం నమః శివాయ తాళ సప్తాహ కార్యక్రమం నేడు శనివారం ఉదయం 11 గంటలకు వైభవంగా ముగియనుంది.ఇట్టి కార్యక్రమానికి వేలాదిగా భక్తులకు తరలిరానన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేయనున్నారు నేడు ముగింపు సందర్భంగా ఉద్వాసన అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ జరుపబడును. కావున మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కుర్తివాడ గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# ఇల్లంతకుంటలో రెడ్డి దీక్ష పోస్టర్ ఆవిష్కరణ



ఇల్లంతకుంట సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు ఉమ్మెంతల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి ఈనెల 8న హైదరాబాద్ లో జరిగే రెడ్డిల నిరసన దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రెడ్డిలకు ఇచ్చిన 4 హామీలు - 1000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్, రైతుబీమా పునరుద్ధరణ, బుద్వేల్ లో 15 ఎకరాల భూమి కేటాయింపు, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల అమలు వెంటనే చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఆలయ పునః నిర్మాణాల్లో వేగం పెంచాలి

**-భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో మంత్రి పొంగులేటి సమావేశం.**

**-గత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు : విలేఖరుల సమావేశంలో మంత్రి పొంగులేటి**

భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం దర్శించుకున్న అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి సమీక్షా సమావేశం క్షేత్రస్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..భద్రాచలం ఆలయ నిర్మాణ పనులు ప్రతీ రోజు పకడ్బందీగా చేయాలని,మూడు షిఫ్ట్ లుగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని 24గంటలు పని జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 25శాతం పనులే జరిగాయని అసంతృప్తి వ్యక్తం చేశారు.పనుల్లో అలసత్వం వహిస్తే ఊరుకొనే ప్రసక్తే లేదని హెచ్చరించారు.దేవాదాయశాఖ పై తమకు ఎంతో నమ్మకం ఉందని, నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా ఆలయ నిర్మాణాలు జరిపించాలని సూచించారు. అదేవిధంగా ఆలయానికి తీసుకొనే రాళ్ళ నాణ్యత ఖచ్చితంగా ఉండాలని,మేలిమి కలిగిన వాటిని నిర్మాణాలకు ఉపయోగించాలని సంబంధిత నిర్మాణ సిబ్బందికి తెలిపారు.ఎటువంటి అవసరాలు ఉన్న దగ్గర ఉండీ చూసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్ ను మంత్రి ఆదేశించారు.ఆలయ నిర్మాణాలకు ఏ నిర్ణయాలైన తక్షణమే తీసుకోవాలని,వాటి జాబితా ప్రణాళిక ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల అందించాలన్నారు. ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపి,అనుమతి తీసుకొని వాటిని తక్షణమే మంజూరు చేయిస్తానని అధికారులకు మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆలయ ఈ.ఓ దామోదర్, క్షేత్ర కన్సల్టెంట్ ప్రతినిధులు సత్య కృష్ణ, సూర్యనారాయణమూర్తి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు విలేఖరుల సమావేశంలో మంత్రి పొంగులేటి గతంలో పదేళ్ళు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంతోనే.. మనకు పోలవరం ముప్పు పొంచి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం భద్రాచలంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో దేవస్థాన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు మండలాలను, భద్రాచలం చుట్టుపక్కల ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేయడం బాధాకరమని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో ప్రస్తుతం వరదలు లేకున్నా... భవిష్యత్ లో భద్రాచలం నుంచి ములుగు వరకు సాధారణం కంటే 20-25 అడుగుల వరకు అధికంగా బ్యాక్ వాటర్ ఉధృతి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. గతంలో సి డబ్ల్యూ సి, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలకు గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలు విన్నవించినా.. వారు పట్టించుకోవడం లేదని తెలిపారు. పోలవరానికి తాము వ్యతిరేకం కాదని .. తెలంగాణలో ముంపు ప్రాంతాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. పార్లమెంట్ సమావేశాల నాటికి తెలంగాణ ఎంపీలు, గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి.. పోలవరం ప్రభావంతో జరిగే వరద ముప్పు తీవ్రతను వివరించి.. పునః పరిశీలించాలని కోరతామని ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీవో రాహుల్ పాల్గొన్నారు.

# భద్రాచలం ఆలయ పునః నిర్మాణాల్లో వేగం పెంచాలి

**-భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో మంత్రి పొంగులేటి సమావేశం.**

**-గత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు : విలేఖరుల సమావేశంలో మంత్రి పొంగులేటి**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4





భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం దర్శించుకున్న అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి సమీక్షా సమావేశం క్షేత్రస్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..భద్రాచలం ఆలయ నిర్మాణ పనులు ప్రతీ రోజు పకడ్బందీగా చేయాలని,మూడు షిఫ్ట్ లుగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని 24గంటలు పని జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 25శాతం పనులే జరిగాయని అసంతృప్తి వ్యక్తం చేశారు.పనుల్లో అలసత్వం వహిస్తే ఊరుకొనే ప్రసక్తే లేదని హెచ్చరించారు.దేవాదాయశాఖ పై తమకు ఎంతో నమ్మకం ఉందని, నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా ఆలయ నిర్మాణాలు జరిపించాలని సూచించారు. అదేవిధంగా ఆలయానికి తీసుకొనే రాళ్ళ నాణ్యత ఖచ్చితంగా ఉండాలని,మేలిమి కలిగిన వాటిని నిర్మాణాలకు ఉపయోగించాలని సంబంధిత నిర్మాణ సిబ్బందికి తెలిపారు.ఎటువంటి అవసరాలు ఉన్న దగ్గర ఉండీ చూసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్ ను మంత్రి ఆదేశించారు.ఆలయ నిర్మాణాలకు ఏ నిర్ణయాలైన తక్షణమే తీసుకోవాలని,వాటి జాబితా ప్రణాళిక ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల అందించాలన్నారు. ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపి,అనుమతి తీసుకొని వాటిని తక్షణమే మంజూరు చేయిస్తానని అధికారులకు మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆలయ ఈ.ఓ దామోదర్, క్షేత్ర కన్సల్టెంట్ ప్రతినిధులు సత్య కృష్ణ, సూర్యనారాయణమూర్తి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు విలేఖరుల సమావేశంలో మంత్రి పొంగులేటి గతంలో పదేళ్ళు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంతోనే.. మనకు పోలవరం ముప్పు పొంచి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం భద్రాచలంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో దేవస్థాన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు మండలాలను, భద్రాచలం చుట్టుపక్కల ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేయడం బాధాకరమని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో ప్రస్తుతం వరదలు లేకున్నా... భవిష్యత్ లో భద్రాచలం నుంచి ములుగు వరకు సాధారణం కంటే 20-25 అడుగుల వరకు అధికంగా బ్యాక్ వాటర్ ఉధృతి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. గతంలో సి డబ్ల్యూ సి, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలకు గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలు విన్నవించినా.. వారు పట్టించుకోవడం లేదని తెలిపారు. పోలవరానికి తాము వ్యతిరేకం కాదని .. తెలంగాణలో ముంపు ప్రాంతాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. పార్లమెంట్ సమావేశాల నాటికి తెలంగాణ ఎంపీలు, గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి.. పోలవరం ప్రభావంతో జరిగే వరద ముప్పు తీవ్రతను వివరించి.. పునః పరిశీలించాలని కోరతామని ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీవో రాహుల్ పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది

**-డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జిల్లా ఉపాధ్యాయ పురస్కారాల కార్యక్రమం**

కామారెడ్డి ,సెప్టెంబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి ఆలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, కామారెడ్డి డి.ఎస్.పి మధుసూదన్,తెలంగాణ ఫార్మా కౌన్సిల్ సభ్యులు చిలువేరి మారుతి లు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని,సాంకేతిక పరిజ్ఞానం ఎంతగా పెరిగినా ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయ మార్గాలు ఎన్నటికీ రావని అన్నారు. విద్యార్థులకు పుస్తక జ్ఞానాన్ని కాకుండా సామాజిక అంశాల పైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత నేటితరం ఉపాధ్యాయుల పైన ఉన్నదని ఆ దిశగా విద్యార్థులకు మార్గదర్శకం చేయాలని అన్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న 16 మంది ఉపాధ్యాయులకు ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమ సమన్వయకర్త ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని పేద మధ్యతరగతి విద్యార్థులు నాణ్యమైన విద్యను అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయుల పైన ఎంతగానో ఉన్నదని అన్నారు.ఉపాధ్యాయుడి మార్గదర్శకత్వమే విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకు వెళుతుందని నిస్వార్థంగా సేవ చేసే వారికి అవార్డులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్,అధ్యక్షులు జమీల్ అమ్మద్,ఐవిఎఫ్ జిల్లా విభాగం నాయకులు దొంతి సుధాకర్,కోశాధికారి కస్వ వెంకన్న,ఎర్రం విజయ్, బుక్క రజని,గజవాడ అన్నపూర్ణ,పర్ష వెంకటరమణ,ఎల్లంకి సుదర్శన్,భీమ్ రాజ్ లు పాల్గొన్నారు.

# విజిలెన్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి









భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4

శుక్రవారంన కొత్తగూడెం ఏరియాలోని వీకేసీఎం (వి కే సి ఎం) వద్ద కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ( సీఎం పిఎఫ్) ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు అవినీతి నిర్మూలన, పారదర్శకత, నిజాయితీ, అవినీతి నిరోధక చర్యలపై అవగాహన కల్పించారు. విధి నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిబంధనలను పాటిస్తూ, పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. అవినీతి అనేది సంస్థ అభివృద్ధికి మాత్రమే కాకుండా సమాజ పురోగతికి కూడా అడ్డంకిగా మారుతుందని, దీనిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అధికారులు తెలిపారు. ఉద్యోగులు తమ విధులను నిష్పక్షపాతంగా, నిజాయితీగా నిర్వహిస్తూ సంస్థపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. అలాగే, సీఎం పిఎఫ్ పథకాలు, ఉద్యోగులకు అందుతున్న ప్రయోజనాలు, ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించిన సేవలు వాటిలో పారదర్శకత ప్రాముఖ్యతపై కూడా అవగాహన కల్పించారు. ఉద్యోగులు తమకు అందుబాటులో ఉన్న అధికారిక సమాచారాన్ని వినియోగించుకోవాలని, మధ్యవర్తులను ఆశ్రయించకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కమిషనర్ వంశీధర్ , రీజినల్ కమిషనర్ కనకమ్మ , అసిస్టెంట్ కమిషనర్ చిరంజీవి, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ సులోచన, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, వికేసిఎం మేనేజర్ మురలి, ఏఐటియూసి రిప్రెసెంటేటివ్ హీరాలాల్ ,ఐఎన్‌టియూసి ఫిట్ సెక్రటరీ గోపు కుమారస్వామి సీఎం పిఎఫ్అధికారులు, సింగరేణి అధికారులు, వి కే సీఎంఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ మహాసభలకు వితరణ చాటుకున్న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఆది లక్ష్మమ్మ

-రైతు జాతీయ మహాసభలకు వితరణ చాటుకున్న తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చెల్లా ఆది లక్ష్మమ్మ

-ఆదిలక్ష్మమ్మను ఆదర్శంగా తీసుకోవాలి రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జూలకంటి



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 4:(తెలంగాణ పత్రిక):-

భూమికోసం భుక్తి కోసం మానవాళి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో భర్తతో పాటుగా అండదండలుగా నిలిచిన చెల్లా ఆదిలక్ష్మమ్మ తనకు వచ్చే పెన్షన్ ను మహాసభలకు 41వేల రూపాయలు ఇచ్చి వితరణ చాటుకున్నారు. శుక్రవారం స్థానిక కృష్ణ కాలనీలో తన కుమారుడు చల్లా చంద్రారెడ్డి గృహంలో ఉన్న ఆమె జాతీయ మహాసభల గురించి తెలుసుకొని మహాసభల జయప్రదానికి తనకు వచ్చే పెన్షన్ ను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రైతు సంఘం జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి ని పిలిచి తన పెన్షన్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా 102సంవత్సరాలు వయసు కలిగిన ఆమె తన జ్ఞాపకశక్తిని కోల్పోకుండా పార్టీ స్థితిగతుల పై అడిగి తెలుసుకోవడం జరిగింది. సాయుధ పోరాట సందర్భంగా అందులో పాల్గొన్న తన భర్త చల్లా సీతారామరెడ్డి ని పోలీసులు నిర్బంధించి జైల్లో పెట్టిన సందర్భంగా తాను ఏమాత్రం బెదరకుండా ధైర్యంతో ఉద్యమానికి పరోక్షంగా సహకరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నాడు సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశానికే మార్గదర్శకమైనదని ఆ పోరాట ఫలితంగానే వేలాదిమంది పేదలు భూములను దక్కించుకున్నారని భూ స్వాముల నుండి విముక్తి కలిగిందని ఆయన అన్నారు. ఆ ఉద్యమం పూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలని అన్యాయాన్ని ఎదిరించే గుణం ప్రతి మనిషిలో రావాలని ఆయన ఆకాంక్షించారు. రైతు లేనిదే రాజ్యం లేదన్నది వాస్తవ మైన విషయమని ఆ క్రమంలో జాతీయస్థాయిలో జరిగి రైతు మహాసభలకు సహకరించాలని ఆయన కోరారు. నేటి పాలకులు రైతులు మోయలేని ఎరువుల ధరలను పెంచి రైతు వ్యవసాయం చేయలేని విధంగా విధానాలకు పాలకులు పాల్పడుతున్నారని అన్నారు. జాతీయ స్థాయిలో జరిగే మహాసభల్లో రైతు న్యాయం జరిగే విధంగా తీర్మానాలు పోరాట కార్యక్రమాలు రూపొందిస్తారని వారు తెలిపారు. అత్యంత ప్రాధాన్యం కలిగిన ఈ మహాసభలకు ప్రతి ఒక్కరు ఆర్థిక హార్థిక సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెల్లా ఆదిలక్ష్మమ్మ కుమారుడు చంద్రారెడ్డి కోడలు మల్లిక మనవరాలు దివ్య మనుమడు దీపక్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బి కార్ మల్లేష్, జిల్లా రైతు సంఘం కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మల్లారెడ్డి, సిఐటియు నాయకులు రామ్మూర్తి లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, టాప్రా సత్యనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మున్నూరు కాపు ఇలవేల్పు నాయకమ్మ తల్లికి మంగళహారతులు







-హాజరైన మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు బోప్ప దేవయ్య బిఆర్ఎస్ తోట ఆగయ్య నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో చివరి శుక్రవారం రోజున మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నాయకమ్మ అమ్మవారికి ఘనంగా మంగళహారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపడతారు అదే క్రమంలో మున్నూరు కాపు కుల బాంధవులు నేడు ఘనంగా అమ్మవారికి మంగళహారతులు ఇచ్చి అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతిగౌడ్ ముఖ్య అతిథులుగా హాజరవగా వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ పార్టీల మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు మున్నూరు కాపు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు అమ్మవారి అందుకున్న నాయకులు అమ్మవారి ఆశీస్సులతో రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు బొప్ప దేవయ్య మాట్లాడుతూ ఎగువ మానేరు జలాశయం ద్వారా ఈ ప్రాంత రైతులకు ఆనందం కలుగుతోందని, మున్నూరు కాపులు కులదైవంగా కొలిచే నాయకమ్మ అమ్మవారిని ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో పూజించాలని కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతిగౌడ్ మాట్లాడుతూ తనను కార్యక్రమానికి ఆహ్వానించి తమలో ఒకరిగా చూసినందుకు అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నాయకులతోపాటు మున్నూరు కాపు నాయకులు ఎర్ర నరసయ్య వేషాల వెంకటి సిరిపురం రవి సిరిపురం శంకర్ సిరిపురం అంజయ్య కూర సురేష్, జిల్లెల్ల పరశురాములు, గంట శ్రీనివాస్, గంట అశోక్, పల్లె బాలయ్య, వేషాల పెద్ద రామచంద్రం, చిన్న రామచంద్రం, రమేష్, పల్లె శ్రీనివాస్, వెనింగారి లచ్చయ్య, గంగిశెట్టి బిక్షపతి, బోయినగారి లింగం, రామచంద్రం గంధ్యదపు రాజు, మల్లేశం, గంధ్యదపు శంకర్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారి ఆశీస్సులు పొందడానికి తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులై అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు

# కష్టాన్ని జయించిన చాణక్య

-434 మార్కులతో ఎంబీబీఎస్ సీటు కైవసం

ఆళ్లపల్లి సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక)



మారుమూల గిరిజన గూడెం నుంచి వైద్య విద్య వరకు ఒక రైతు బిడ్డ చేసిన ప్రయాణం యావత్ మండలానికి గర్వకారణంగా నిలిచింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం నడిమిగూడెం గ్రామానికి చెందిన పాయం చాణక్య నీట్ 2026-27లో ప్రతిభ కనబరిచారు. వ్యవసాయంపై ఆధారపడిన నిరుపేద గిరిజన (ఎస్టీ) కుటుంబం నుంచి వచ్చిన చాణక్య 434 మార్కులు సాధించి 19,680 ర్యాంకు పొందారు. కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం నిర్వహించిన కౌన్సెలింగ్ లో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద, ఎస్టీ కేటగిరీలో ఆయనకు మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ బాచుపల్లి,హైదరాబాద్ లో ఎంబిబిఎస్ సీటు లభించింది సరైన సౌకర్యాలు లేని మారుమూల ప్రాంతంలో పెరిగిన చాణక్య, ఆర్థిక ఇబ్బందులు, భౌగోళిక ప్రతికూలతలను లెక్కచేయకుండా పట్టుదలతో చదివి ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారు. చాణక్య సాధించిన విజయంపై నడిమిగూడెం గ్రామస్తులు, ఆళ్లపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా చేరుకోవచ్చని నిరూపించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని పలువురు అభినందిస్తున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి



ముధోల్: 04సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభయాత్రను నిర్వహించారు. దీంతో విద్యార్థులు గోపికలు, శ్రీకృష్ణుని వేషధారణలో ర్యాలీలో సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. శోభయాత్రలో పలుచోట్ల గ్రామస్తులు ఉట్టి ఏర్పాటు చేయడంతో కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలపై విద్యార్థులు నృత్యాలు చేశారు. తదితర ప్రధాన కూడళ్ల వద్ద విద్యార్థులకు పండ్లు, తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారు.

# బిజెపి మండల కార్యకర్తల సమావేశం

-ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఉడువుల యాదగిరి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల బీజేపీ అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఉడువుల యాదగిరి హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒక కుటుంబ సభ్యుడిలా 2029లో అధికారమే లక్ష్యం ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ వివరించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తే పార్టీకి బలం... కార్యకర్తే విజయానికి పునాది! రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, 2029లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, ఐక్యంగా పనిచేయాలని పని చేసిన వారిని పార్టీ గుర్తిస్తుందని సూచించారు. కార్యకర్తల ఐక్యత -- పార్టీ బలోపేతం పార్టీ బలోపేతం -- 2029లో బీజేపీ విజయం 2029 లక్ష్యం... బీజేపీ అధికారం. ఈకార్యక్రమంలో సర్పంచ్ పొన్నాల మహేష్ బండ దేవయ్య జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ ధార్మిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజిత్ హుస్సేన్ నాయకులు పత్తి స్వామి సర్వోత్తమ్ దేవేందర్ గౌడ్ కృష్ణ కాంతి యాదవ్ నాగరాజు గౌడ్ దేవా గౌడ్ సత్యనారాయణ రవీందర్ శ్రీశైలం యాదవ్ దేవేందర్ యాదవ్ నర్సింలు దేవేందర్ నాయక్ శ్రీనివాస్ గౌడ్ అంజన్ రావు రమేష్ నవీన్ రాజు రెడ్డి రాజు తిరుపతి శ్రీనివాస్ చారి నాయకులు పాల్గొన్నారు.

## బహిరంగ చర్చకు సిద్ధం అని కేటీఆర్ కు సవాల్ విసిరిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మిర్యాలగూడ ప్రతినిధి// సెప్టెంబర్ 4:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడలో బిఆర్ఎస్ నేతలపై కేటీఆర్ పై ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేటీఆర్ నిరాధారమైన అబద్ధాలు ప్రచారం చేస్తు ప్రజలను తప్పుదో పట్టిస్తున్నారని విమర్శించారు. దమ్ముంటే మిర్యాలగూడ రాజీవ్ గాంధీ సెంటర్ లేదా నల్గొండ క్లాక్ టవర్ వద్ద చర్చకు రావాలని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సవాల్ చేశారు శుక్రవారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడలో 25,703 మంది రైతులకు 197 కోట్లు రుణమాఫీ లబ్ది జరిగిందని ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా రూపాయలు 2005 కోట్ల మేర రైతుల రుణమాఫీ చేశామన్నారు సాగర్ కాల్వ ద్వారా 9000 క్యూసెక్కుల నీరు విడుదల చేసి చివరి ఫైర్ వరకు నీరు అందిస్తామని 1000 కోట్లతో నూతన రహదారులు నిర్మాణం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసినట్లు చెప్పారు సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

## అరుదైన రక్త వ్యాధితో బాధపడుతున్న గర్భిణికి ప్రాణదానం

-తల్లి బిడ్డను కాపాడిన యశోద సోమాజిగూడ వైద్యుడు ప్రేమ్ కుమార్




జగిత్యాల, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):

టీటీపీ (త్రంభోటిక్ త్రంభోసైటోపెనిక్ పర్పురా) అనే అరుదైన రక్త వ్యాధితో బాధపడుతున్న ఐదు నెలల గర్భిణికి యశోద సోమాజిగూడ వైద్యులు విజయవంతంగా చికిత్స అందించి తల్లి బిడ్డను క్షేమంగా కాపాడినట్లు హేమటాలజీ విభాగం డాక్టర్ విక్రమ్ కుమార్ వివరాలను వెల్లడించారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో హేమటాలజీ విభాగం డాక్టర్ విక్రమ్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిజామాబాద్‌కు చెందిన గర్భిణి తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. ఆమెకు ప్లేట్‌లెట్ల సంఖ్య 10 వేలకు హిమోగ్లోబిన్ 5.5 గ్రాములకు పడిపోయింది. పరీక్షల అనంతరం ఆమెకు టీటీపీ ఉన్నట్లు నిర్ధారించారు. టీటీపీలో చిన్న రక్తనాళాల్లో గడ్డలు ఏర్పడి ప్లేట్‌లెట్లు తగ్గుతాయని దీంతో మూత్రపిండాలు గుండె వంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని అత్యవసర చికిత్సతో రోగి కోలుకుని ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగిందని అన్నారు. ప్రస్తుతం తల్లి బిడ్డ ఇద్దరూ క్షేమంగానే ఉన్నారని పేర్కొన్నారు. యశోద సోమాజిగూడలో అరుదైన రక్త వ్యాధుల నిర్ధారణ చికిత్సకు ఆధునిక సదుపాయాలతో పాటు ప్లాస్మా ఎక్స్ఛేంజ్ సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

## నూతన కమిటీ సభ్యులకు సన్మానం

ముధోల్:04సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులను మండల అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భ ంగా ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మాలిక్ ఇద్రీజ్ ఖాన్, వంశీకృష్ణ, అబ్దుల్ అజీజ్, జనరల్ సెక్రెటరీగా రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గోవింద్ పటేల్, విజయభారతి, నగరం మహిరాజ్, జై భీమ్, సెక్రటరీగా రామారావు, సాయినాథ్, పోతా రెడ్డి, పాష, సభ్యులుగా విట్టల్, భోజందర్, సరోజ, లోలం మురళి తో ఎన్నుకోవడంతో పలువురిని సన్మానించారు. దీంతో మండల అధ్యక్షులు మాట్లాడుతూ .. కాంగ్రెస్ బలోపేతం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎజాజ్ ఉద్దీన్,నాయకులు సురేందర్ రెడ్డి,సాయినాథ్,గౌతమ్,రాజేందర్ రెడ్డి, మాక్ధూమ్, శ్రీనివాస్ గౌడ్, విట్టల్ కాంబ్లె,సంజు,అభిద్, అఫ్రోజ్,, తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళా వార్డు సభ్యురాలిపై సర్పంచ్ జీడిపల్లి నర్సింహ రెడ్డి వర్గం కక్షసాధింపు

-అధికారులకు, ఎస్సీ, కమిషన్‌కు బాధితురాలు ప్రత్యూష ఫిర్యాదు

కామారెడ్డి ,సెప్టెంబర్. 04, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా, పాల్వంచ మండలం, ఫరీద్‌పేట గ్రామానికి చెందిన 9వ వార్డు ఎస్సీ మహిళా వార్డు సభ్యురాలు దేవోల్ల ప్రత్యూషపై గ్రామ సర్పంచ్ జీడిపల్లి నర్సింహ రెడ్డి ఆయన అనుచరులు నిరంతరం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, పంచాయ తీరాజ్ అధికారులు, మంత్రులు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌లు, గ్రామ ప్రజలు మరియు అధికారులకు ఆమె తన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఫరీద్ పేట్ గ్రామంలో ఎస్సీ మహిళా రిజర్వేషన్ కింద వార్డు సభ్యురాలిగా గెలుపొందినప్పటి నుండి గ్రామ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ కోల బాలగౌడ్, ప్రభుత్వ ఉద్యోగైన ఉపాధ్యాయుడు కొంగల వెంకటి, మరియు 2వ వార్డు సభ్యురాలి భర్త




కంఠం సిద్ధారాములు వ్యక్తిగత కక్షలతో తనను వేధిస్తున్నారని తెలిపారు. గత మార్చి నెలలో తాను ఎస్సీ కులానికి చెందినదాన్ని కాదంటూ, ఎస్సీ కోటాను రద్దు చేసి వార్డు మెంబర్ పదవి నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో కంఠం సిద్ధారాములు సర్పంచ్ జీడిపల్లి నర్సింహ రెడ్డి అండదండలతో తప్పుడు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఆ సమయంలో పలు గొడవలు, కేసులు, బైండోవర్‌లు జరిగాయని, కలెక్టర్ ఆదేశానుసారంగా అధికారులు తాము ఎస్సీ షెడ్యూల్ కులానికి చెందిన వారమని అధికారికంగా ధ్రువీకరించినప్పటికీ వారి తీరు మారలేదని తెలిపారు. అయినప్పటికీ విసిగిపోకుండా, సచివాలయంలో సైతం మళ్లీ అవే తప్పుడు ఫిర్యాదులు చేస్తూ దళిత జాతికి చెందిన ఒక మహిళా ప్రజాప్రతినిధిని మానసికంగా కుంగదీస్తున్నారని వాపోయారు. మహిళలను వేధిస్తూ, కులంపేరుతో అణగదొక్కాలని చూస్తున్న సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ బాలా గౌడ్, ప్రభుత్వ టీచర్ కొంగల వెంకట్, కంఠం సిద్ధారాములుపై ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లో మరియు జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆమె వెల్లడించారు. కావున ఇప్పటికైనా అధికారులు, ముఖ్యమంత్రి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ స్పందించి మహిళలను వేధిస్తున్న వీరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు తగిన న్యాయం చేయాలని బాధితురాలు డి. ప్రత్యూష కోరారు.

## బిసి జేఏసీ ఆధ్వర్యంలో కొరివి కృష్ణ స్వామి ముదిరాజు 133వ జయంతి

-కృష్ణ స్వామి ముదిరాజ్ కు పూలమాలలతో ఘనమైన నివాళులు...బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 4:(తెలంగాణ పత్రిక):-



హైదరాబాద్ తొలి మేయర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రముఖ రచయిత విద్యావేత్త పాత్రికేయుడు స్వతంత్ర సమరయోధుడు బహుజన నాయకుడు శ్రీ కొరివి కృష్ణ స్వామి ముదిరాజు 133వ జయంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువకులు నడుము బిగించి ఆయన ఆశయ సాధన కొరకు కృషి చేయాలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మేనిఫెస్టోలో చేర్చిన విధంగా తెలంగాణలో అత్యధికంగా ఉన్న ముదిరాజులను బిసి డి నుంచి బీసీ ఏ లోకి త్వరగా అమలు చేసి ప్రకటించాలి బీసీ బిడ్డ మహిళ మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరాఫ్ చేసి తొలగించడం చాలా అన్యాయం దుర్మార్గం బీసీ సంఘాల బీసీ జేఏసీ పక్షాన మేము చాలా తీవ్రంగా తెలంగాణ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ ఖండిస్తున్నాం ఇప్పటికైనా బీసీలు అందరూ ఐక్యమత్యమై మన హక్కులను మనం సాధించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జనగణలో కులగణ నకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆగస్టు 14 తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్ గెజిట్ లో 10వ కాలంలో మీరు ఎస్సీ నా మీరు ఎస్టీ నా ఇతరులు అని చేర్చి ఓబీసీలకు సంబంధించిన కాలం లేకపోవడం ఓబీసీలను లెక్కించకపోవడం మోసం చేస్తున్న బి జె పి ప్రభుత్వం చాలా అన్యాయం సిగ్గుచేటు దుర్మార్గం 1893సెప్టెంబర్ లో కృష్ణాష్టమి రోజు జన్మించిన శ్రీ కొరివి కృష్ణస్వామి ముదిరాజు కృష్ణస్వామి ముదిరాజ్ హైదరాబాద్ సామాజిక రాజకీయ విద్యారంగాలలో ప్రముఖంగా పనిచేసిన నాయకుడు ఆయన కార్యకర్త రచయిత పాత్రికేయుడు విద్యావేత్త మున్సిపల్ కౌన్సిలర్ గా సేవలందించారు 1957 1958 హైదరాబాద్ తొలి మేయర్ గా పని చేశారు కృష్ణ స్వామి ముదిరాజ్ పేద ముదిరాజ్ రైతు కుటుంబంలో జన్మించి కష్టపడి విద్యాబ్యాసం పూర్తి చేశారన్నారు. స్థానిక మిర్యాలగూడ పట్టణంలో బీసీ బాలుర వసతి గృహంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి హైదరాబాద్ తొలి మేయర్ ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కొరివి కృష్ణస్వామి ముదిరాజు 133వ జయంతిని ఘనంగా బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీ కొరివి కృష్ణ స్వామి ముదిరాజు చిత్రపటానికి పూలమాలతో గణమైన నివాళులర్పించడం జరిగిందన్నారు. బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ శ్రీ కొరివి కృష్ణ సాంగ్ ముదిరాజు కష్టపడి విద్యాబ్యాసం చేశారన్నారు. గ్రామానికి చెందిన సామాజిక నేపథ్యం రావడంతో అక్కడ దోపిడీకి గురవుతున్న అష్ట కష్టాలు పడుతున్న ప్రజానీకం వారు అవలంబిస్తున్న మూఢనమ్మకాలు ఆచారాలను ప్రత్యక్షంగా చూడడం జరిగిందన్నారు. వృత్తిరీత్యా తన తండ్రి బ్రిటిష్ సైన్యం లో పనిచేయడంతో త్యాగశీలత తమతో మమేకమైందని చెప్పవచ్చని అన్నారు. చాతరగతి ఉన్నత పాఠశాలలో కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారన్నారు తర్వాత బొంబాయిలో ముద్రణ ప్రచురణ సాంకేతికపై శిక్షణ పొందారు ఎంతకాలం నిజాం ప్రభుత్వ ప్రధానమంత్రి మహారాజ్ కిషన్ ప్రసాద్ పెద్ద ప్రైవేటు కార్యదర్శిగా ఎడిటర్ జనరల్ తరంలో పనిచేసే రచయితగా పాత్రికేయుడు ఆయనకు చరిత్ర జర్నలిజం ప్రచున్న రంగాలపై గొప్ప ఆసక్తి ఉండేది అన్నారు. దక్కన్ స్టార్ అనే రంగుల పత్రికలో పనిచేశారు అన్నారు. మాసావా అంటే ఉర్దూ పత్రికలకు సంపాదకత్వం వహించారన్నారు 1925లో సొంత ముదిరాజ్ స్థాపించారన్నారు 1929 హైదరాబాద్ నగర చరిత్ర సంస్కృతి భవనాలు ప్రముఖ వ్యక్తుల గురించి వివరించే విక్టోరియల్ హైదరాబాద్ అనే గ్రంధాన్ని ప్రచురించారన్నారు ఈ గ్రంథం హైదరాబాద్ చరిత్రకు ముఖ్యమైన దస్తావేజుగా గుర్తించబడిందన్నారు ముదిరాజ్ సమాజానికి సేవలు 1922,లో ఆయన ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపన స్థాపించి సమాజంలో ఐక్యత విద్య సామాజిక చైతన్యం పెంపొందించేందుకు కృషి చేశారన్నారు కృష్ణ స్వామి ముదిరాజు జీవితాన్ని పరిశీలిస్తే ఒక విషయం స్పష్టమవుతుందన్నారు సమాజాభివృద్ధి కేవలం రాజకీయ ఆపదలతో రాదు అని అన్నారు విద్యా ఐక్యత ఆత్మ గౌరవం చైతన్యం సామాజిక బాధ్యత ప్రజాసేవతో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకే ఆయనను కేవలం ముదిరాజ్ నాయకుడిగా కాకుండా సామాజిక చైతన్యతగా విద్య ప్రేరణ దాతగా సంఘటిత శక్తికి మార్గదర్శక గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఇప్పటికి ఎంతైనా ఉందని అన్నారు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 133వ జయంతి రోజున ఆయనను స్మరించుకోవడం మాత్రమే కాదు ఆయన చూపిన మార్గంలో విద్యా ఆత్మగౌరావం సామాజిక బాధ్యతలకు అడుగులు వేయడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి నిన్న జరిగిన బిసి బిడ్డ మహిళా మంత్రి కొండ సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరపు చేసి తొలగించడం చాలా అన్యాయం దుర్మార్గం బీసీ సంఘాల జేఏసీ పక్షాన చాలా తీవ్రంగా తెలంగాణ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ ఖండిస్తున్నాం ఇప్పటికైనా రాష్ట్ర దేశవ్యాప్తంగా ఉన్న బీసీల అందరు ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలి అన్నారు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 2020లో జరిగే జనగణలో కులగనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆగస్టు 14 తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్ గెజిట్లో ఎస్సీ ఎస్టీ అని చేర్చి ఓబీసీలకు సంబంధించిన కాలం లేకపోవడం చాలా అన్యాయం సిగ్గుచేటు దుర్మార్గం తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను బిసిడి నుంచి బీసీ ఏ ల్లోకి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మేనిఫెస్టోలో చేర్చిన విధంగా త్వరగా అమలు చేసి ప్రకటించాలన్నారు చేయలేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు అన్నారు మేమెంతో మాకంత బీసీల జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలన్నారు. శ్రీ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 133వ జయంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువకులు నడుంబిగించి పాటుపడాలని కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ బాలుర వసతిగృహ వార్డెన్ తరుణ్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి నక్క నాగరాజు ముదిరాజ్, సామాజికవేత్త ఉద్యమకారుడు ఎండి మహమ్మద్ కొత్తగూడెం, భాను, విక్రమ్, వినోద్, సాయిరాం, జాను, గోపి, దత్తు, రాజేష్, అనిల్, శివ, అనిల్, కిరణ్, చైతన్య, నాగరాజు, భరత్, ఈశ్వర్, కార్తీక్ సుమన్, నవీన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, 01.10.2026 అర్హత తేదీగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్-2026)లో భాగంగా క్లైయిమ్స్ అభ్యంతరాల స్వీకరణ కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో 05.09.2026, 06.09.2026 12.09.2026, 13.09.2026 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా ఓటర్లు సంబంధిత పోలింగ్ స్టేషన్‌లో అందుబాటులో ఉంచిన ముసాయిదా



ఓటర్ల జాబితాను పరిశీలించి, పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే లేదా కొత్తగా పేరు నమోదు, తొలగింపు, మార్పులు అవసరమైతే నిర్ణీత ఫారం-6, ఫారం-7 ఫారం-8 ద్వారా సంబంధిత బి ఎల్ ఓ/ ఈఆర్ఓలకు క్లెయిమ్స్ అభ్యంతరాలు సమర్పించవచ్చు. ప్రత్యేక ప్రచార దినాల్లో సంబంధిత బి ఎల్ ఓలు తప్పనిసరిగా అందుబాటులో ఉంటారు. కావున, జిల్లాలోని ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను పరిశీలించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కోరారు.

# అబద్దాల హామీతో గద్దెనెక్కిన కాంగ్రెస్..కొండూరి రవీందర్ రావు





గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలసి నిరసన తెలిపి రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు హాజరై మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో పూర్తిస్థాయిలో ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపణ ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు సౌకర్యం కంటే ఇబ్బందులు పెంచిందని అన్నారు బస్సుల్లో సీట్లు దొరకక మహిళలు గంటల తరబడి నిలబడి ప్రయాణిస్తున్నారని అన్నారు ఉచిత బస్సు పథకం వల్ల ఆర్టీసీపై భారీ ఆర్థిక భారం పడిందని అన్నారు ఎన్నికల సమయంలో మహిళలు, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని అన్నారు 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు కేసీఆర్ కిట్ వంటి ప్రజలకు ఉపయోగపడే పథకాలను రాజకీయ కారణాలతో నిలిపివేయడం సరికాదని అన్నారు గర్భిణీలు, బాలింతలకు అందించే సంక్షేమ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించే విధానాలను బలోపేతం చేయాలని అన్నారు వృద్ధులు, వితంతువులు, ఇతర అర్హులకు పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు రేషన్ కార్డులు, పెన్షన్ల విషయంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని అన్నారు రైతులు ఎరువుల కొరత, కొనుగోళ్లు, మద్దతు ధర వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు మహిళలు, రైతులు, విద్యార్థులు యువత, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని అన్నారు అధికారంలో ఉన్నా లేకున్నా బీఆర్ఎస్ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటుందని అన్నారు మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

జుక్కల్ ఆర్సీ / సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంత్ షిండే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500, రైతులకు ఎకరాకు రూ.15 వేల పెట్టుబడి సాయం,



కౌలు రైతులకు రూ.12 వేల సాయం, కల్యాణలక్ష్మి పథకం కింద రూ.1 లక్షతో పాటు తులం బంగారం వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల మాజీ జడ్పీ చైర్మన్ రాజు, నిజాంసాగర్ మండల సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, గునుకుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, నాయకులు మనోహర్, సాదుల సత్యనారాయణ, బేగరి రాజు, విజయ్, బాబు సేట్, మోహన్‌రెడ్డి, హైమద్ హుస్సేన్‌తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బాకీ కార్డుల పంపిణీ విడ్డూరం

-బీఆర్ఎస్ పాలనపై ఆత్మపరిశీలన చేసుకోవాలి

- ఎండి ఇమ్రాన్

నంగునూరు, సెప్టెంబర్ 4(తెలంగాణ పత్రిక):

బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ బాకీ కార్డుల పేరుతో ప్రజలకు కార్డులు పంపిణీ చేయడం విడ్డూరంగా ఉందని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఉద్యమ సమయంలో నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు తీర్పు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని అన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లను బీఆర్ఎస్ నేతలు ఎగతాళి చేశారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందన్నారు. ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంటోందని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ప్రజలకు కార్డుల రూపంలో వివరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1000 రోజుల పాలనలో 70 వేలకుపైగా ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదేనని అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చేరిన పేద కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు 'బాకీ కార్డులు' పేరుతో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇది వారి రాజకీయ దివాళాకోరు తనానికి నిదర్శనమన్నారు. బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. చౌకబారు విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్, బడుగు సదానందం, బోజు రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-వృద్ధులు, వికలాంగులు, మహిళలతో కలిసి బీఆర్ఎస్ నిరసన

-వంటా వార్పుతో సాగర్ రోడ్డును హోరెత్తించిన బీఆర్ఎస్ శ్రేణులు

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 4:(తెలంగాణ పత్రిక):-






కాంగ్రెస్ ప్రభుత్వ 1000రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు మిర్యాలగూడ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై వంటా వార్పు కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నినాదాలు చేశారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి.. ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.. ప్రజలకు న్యాయం చేయాలి అంటూ నినాదాలతో సాగర్ రోడ్డును హోరెత్తించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడు తూ.. ఎన్నికల సమయంలో వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైం దని విమర్శించారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ప్రభుత్వంపై ప్రజా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పన విజయసింహ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.యూసుఫ్, పెండ్యాల పద్మావతి, కుర్ర చైతన్య, షహనాజ్ బేగం, ధూళిపాల కళావతి, కోదాటి రమ, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్రం ఉమా, గడ్డం దీపిక, గుడిసె జానకమ్మ, లావూరి అరుణ, సందేశ్ రజిని, జనపాల సునీత, పద్మశెట్టి లక్ష్మి, తీరంశెట్టి సీత, రేబిల్లి శ్రీజ, నూనె మమత, బంటు కాత్యాయని, నక్క సంధ్య, బల్లెం దేవకమ్మ, కమటాల స్వరూప, ఎండి. ఇలియాస్ ఖాన్, ఎండి.మగ్దూం పాషా, ఎండి.మాజీద్, ఎండి. షోయబ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్, అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ఇంచార్జ్ లు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జుక్కల్ చౌరస్తాలో బస్సు ప్రమాదం.. క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే



జుక్కల్ ఆర్సి సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)

జుక్కల్ చౌరస్తాలో జరిగిన బస్సు ప్రమాదంలో బస్సు డ్రైవర్ మృతి చెందగా, మరో 12 మంది ప్రయాణికులు గాయపడ్డారు. బస్సులో మొత్తం 13 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారిలో ఒకరికి తలకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన క్షతగాత్రులకు బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా మర్కల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగం శ్రీనివాస్ ఎంపిక

కామారెడ్డి సెప్టెంబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2026సంవత్సరం గాను కామారెడ్డి జిల్లా విద్యా శాఖ ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా లో మర్కల్ ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్‌గా పని చేస్తున్న సంగెం శ్రీనివాస్ ఎంపిక కావటం జరిగింది ఈ సందర్భంగా సంగెం శ్రీనివాస్ మాట్లాడుతు తానను ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసిన కమిటీకి ధన్యవాదాలు చెప్పాడం జరిగింది మర్కల్ ప్రాథమిక పాఠశాల ను ఈ సంవత్సరం మండలంలో అత్యధిక అడ్మీషన్స్వచ్చిన స్కూల్ గా అంతే కాక జిల్లాలో టాప్ 5 వుండడం జరిగింది.

## శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారుల సందడి

(తెలంగాణ పత్రిక) బొంరాస్‌పేట్:



మండల కేంద్రంలోని రెయిన్ బో స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ వేషధా రణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు రంగురంగుల సంప్రదాయ దుస్తుల్లో కృష్ణుడు, రాధ వేషాల్లో కనిపిస్తూ పాఠశాల ప్రాంగణంలో సందడి చేశారు. విద్యార్థుల ఉత్సాహం, చిన్నారుల వేషధారణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. చిన్నారుల అందమైన వేషధారణలను చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా చిన్నారుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు. రైన్బో స్కూల్ ప్రిన్సిపల్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారి సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. చిన్నారుల కృష్ణ, రాధ వేషధారణలు, వారి సందడి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ఉత్సాహంతో రెయిన్ బో స్కూల్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## శ్రీ సాయి పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు






తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 4

కరీంనగర్: శ్రీ సాయి పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో వేడుకలను సందడిగా మార్చారు. శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు, గోపికల వేషధారణలో బాలికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు శ్రీకృష్ణుడి జీవిత విశేషాలను ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అనంతరం నిర్వహించిన ఉట్టి కార్యక్రమం విజయవంతంగా జరిగింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ రాధాకృష్ణ నాయర్ గారు, డైరెక్టర్ శ్రీకళ గారు, ప్రిన్సిపల్ శ్రీనివాస్ గారు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. చిన్నారులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి పండుగలను పాఠశాలలో నిర్వహించడం అభినందనీయమని వారు తెలిపారు. విద్యార్థుల ఆటపాటలు, కృష్ణుడు--గోపికల వేషధారణలు, ఉట్టి కార్యక్రమంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా, విజయవంతంగా ముగిశాయి.

## శ్రీ విద్య పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

పాపన్నపేట, సెప్టెంబర్ 04:(తెలంగాణ పత్రిక)





పాపన్నపేట మండల కేంద్రంలోని శ్రీవిద్య పాఠశాల లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణం లో జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణ లతో అలంకరించి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా పూజలు నిర్వహించి అనంతరం పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉట్టి కొట్టే విద్యార్థులు విశేష ఉత్సాహాన్ని నింపాయి. విద్యార్థులు పోటీ పడుతూ ఉట్టి కొట్టారు.. చిన్నారుల నృత్యాలు, సాంప్రదాయ ప్రదర్శనలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు నైతిక విలువలను పిల్లలకు చిన్నతనం నుంచే అలవర్చడానికి ఇటువంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. శ్రీకృష్ణుని జీవితం మనకు ధర్మం, సమయస్ఫూర్తి, సోదర భావాన్ని నేర్పుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విఠలక్ష్మప్ప, సుమన్, పిటీలు నిఖిత, కృష్ణ,ఉపాధ్యాయులు జ్యోతి ప్రధాన్, విలాస్, ఆర్టిల్, వసుంధర, ఇందిరా, సుజాత, వనజ, గౌతమి, ప్రవతి, అశ్విని,నిర్మల, సునీత, ప్రియాంక, విజయ, దుర్గ, లావణ్య, షీలా, అనురాధ, పల్లవి, తదితరులు పాల్గొన్నారు....




# గ్రామసభ తీర్మానాలకు తూట్లు.. రావల్‌కోల్‌లో నిబంధనలకు విరుద్ధంగా క్వారీ లీజుల పునరుద్ధరణ

- లీజులు పొడిగించవద్దని గతంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం
- ప్రజాభిప్రాయాన్ని తొక్కిపెట్టి దశాబ్దాల పాటు మైనింగ్ అనుమతులు మంజూరు
- అధికారిక రికార్డుల్లో బయటపడ్డ నిబంధనల ఉల్లంఘనలు.. బడా సంస్థలకు అధికారుల వత్తాసు!

మేడ్చల్, సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక :.





గ్రామీణ స్వపరిపాలనకు అత్యున్నత వేదికైన గ్రామసభ తీసుకున్న నిర్ణయాలను గనుల శాఖ అధికారులు బుట్టదాఖలు చేశారు. స్థానిక ప్రజల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కోసం గ్రామ పంచాయతీ పాలకవర్గం మొత్తం ఏకగ్రీవంగా వ్యతిరేకించినా, ఆ ప్రజాభిప్రాయాన్ని తొక్కిపెట్టి ప్రైవేట్ సంస్థలకు దశాబ్దాల పాటు క్వారీ లీజులను అప్పగించిన వైనం మేడ్చల్ మండల పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో తీవ్ర దుమారం రేపుతోంది. పంచాయతీరాజ్ చట్టం నిర్దేశించిన అధికారాలను పట్టించుకోకుండా, భారీ లాబీయింగ్‌తో లీజుల పునరుద్ధరణ జరిగిందనే విమర్శలు అధికారిక రికార్డుల ద్వారా స్పష్టమవుతున్నాయి. 02.02.2023 నాటి గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం సంఖ్య 212 ప్రకారం రావల్‌కోల్ గ్రామ పరిధిలో మైనింగ్, స్టోన్ క్రషర్ యూనిట్ల వల్ల స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలపై 2023 ఫిబ్రవరి 2న గ్రామసభ ప్రత్యేకంగా సమావేశమైంది. సర్పంచ్ రాజబోయిన మహేష్ అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు జరిగిన ఈ సమావేశంలో గ్రామంలోని రాంక్ సిలికాన్, జే.సి.పి.ఎం మరియు ఎస్.ఎస్.ఆర్.ఎస్ కంకర మిషన్లు, క్వారీల గడువు ముగిసిన తర్వాత వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ పునరుద్ధరించకూడదని నిర్ణయించారు. ఈ కీలక నిర్ణయానికి ఉపసర్పంచ్ తెడ్డు రాజారాం, గ్రామ పంచాయతీ కార్యదర్శి అవర్ణతో పాటు పాలకవర్గ సభ్యులైన బంటు భాస్కర్, చుక్క భాగ్యలక్ష్మి, చుక్క బాబు, సబేరా బేగం, మామిండ్ల నిర్మల, ఆకుల శ్రీనివాసులు, బుక్యా సుగుణ, నాందేడ్ నర్సమ్మ, గున్నాల రాములు, మొండె రాజమ్మ, మందాపురం రమేష్ పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతూ రికార్డుల్లో అధికారికంగా సంతకాలు చేశారు.

**ప్రజాభిప్రాయాన్ని తొక్కిపెట్టి దశాబ్దాల పాటు లీజుల పొడిగింపు :**

గ్రామ పంచాయతీ చేసిన అధికారిక తీర్మానాన్ని మైనింగ్ శాఖ ఉన్నతాధికారులు ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదు. గ్రామసభ తీర్మానం కాపీలను బేఖాతరు చేస్తూ, ప్రైవేట్ క్వారీ కంపెనీలకు ఏకంగా 20 ఏళ్ల చొప్పున సుదీర్ఘ కాలానికి లీజులను పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ రికార్డుల పరిశీలన ప్రకారం, సర్వే నంబర్లు 34, 35 & 36 లోని 12.83 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న వీ/ఓ. రాంక్ సిలికాన్ & ఇండస్ట్రీస్ సంస్థకు 2023 జూలై 17 నుండి 2043 జూలై 16 వరకు మైనింగ్ అనుమతులు పొడిగించారు. అదేవిధంగా సర్వే నంబర్లు 37, 38 లోని 9.310 హెక్టార్లలో విస్తరించి ఉన్న వీ/ఓ. జే.సి.పి.ఎం ఇండస్ట్రీస్ (జై చంద్ర ప్రకాష్ మెటల్) సంస్థకు 2024 జనవరి 6 నుండి 2044 జనవరి 5 వరకు మరో 20 సంవత్సరాల పాటు యథేచ్ఛగా లీజును రెన్యూవల్ చేశారు.

**అనుమతుల ఉల్లంఘనలు మరియు వివాదాస్పద సర్వే నంబర్లు :**

మరోవైపు సర్వే నంబర్ 33 లోని 5.261 హెక్టార్లలో వీ/ఓ. సమ్మక్క సారక్క రాక్ సాండ్ ఇండస్ట్రీకి 2028 జూలై 30 వరకు కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అయితే, దీనికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్లు 28, 32 & 35 పరిధిలోని 13.49 హెక్టార్ల భారీ భూమికి సంబంధించి పర్యావరణ అనుమతులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆమోదాలు సరైన క్రమంలో లేకపోవడంతో అధికారిక పత్రాల్లో అది 'నాట్ వర్కింగ్' స్థితిలో ఉన్నట్లు నమోదైంది. పక్కపక్కనే ఉన్న సర్వే నంబర్లలో ఒకవైపు అనుమతులు లేకపోయినా, మరోవైపు గ్రామసభ తిరస్కరించినా యథేచ్ఛగా మైనింగ్ దందాను కొనసాగించేలా శాఖాపరమైన మద్దతు లభించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**చట్టాలను తుంగలో తొక్కిన అధికారులు.. ఉన్నత స్థాయి విచారణకు డిమాండ్ :**

రాజ్యాంగబద్ధంగా గ్రామసభకు ఉన్న హక్కులను విస్మరించి, స్థానిక పంచాయతీ తీర్మానాన్ని తొక్కిపెట్టి నిబంధనలకు విరుద్ధంగా లీజులు ఎలా మంజూరు చేశారనే అంశంపై రావల్‌కోల్ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని పణంగా పెట్టి క్వారీ యాజమాన్యాలకు మేలు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, విజిలెన్స్ విభాగం తక్షణమే స్పందించి క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని, గ్రామసభ ఏకగ్రీవ తీర్మానానికి కట్టుబడి అక్రమ లీజుల పునరుద్ధరణను వెంటనే రద్దు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# లింగంపల్లి దయానంద్ వ్యాసం: ఉపాధ్యాయుడు తరగతి గదిలోనే కాదు... సమాజ నిర్మాణంలోనూ శిల్పి

కొత్తగూడెం (ప్రత్యేక ప్రతినిధి): సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)



"ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితాన్ని మార్చగలడు, ఒక మంచి విద్యా వ్యవస్థ ఒక తరాన్నే మార్చగలదు" అనే ఆశయంతో సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ వ్యాసకర్త లింగంపల్లి దయానంద్ ఒక ప్రత్యేక వ్యాసంలో ఉపాధ్యాయుడి విశిష్ట పాత్రను వివరించారు. భారత తొలి ఉపరాష్ట్రపతి, రెండో రాష్ట్రపతి, మహా తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన ప్రాశస్త్యాన్ని, ప్రస్తుత విద్యా వ్యవస్థలోని సవాళ్లను ఆయన సమగ్రంగా విశ్లేషించారు. విద్యా రంగంలో చారిత్రక మైలురాయి 2024--25 నివేదిక ఆధారంగా దేశంలో విద్యా వ్యవస్థ విస్తరణను వ్యాసంలో పేర్కొన్నారు: ఉపాధ్యాయుల సంఖ్య: దేశంలో తొలిసారిగా ఉపాధ్యాయుల సంఖ్య 1,01,22,420 చేరి కోటి మార్కును దాటింది. మహిళా భాగస్వామ్యం: ఉపాధ్యాయుల్లో మహిళల వాటా 54.2%కి పెరిగింది. విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి: ఫౌండేషనల్ స్థాయిలో 10:1, ప్రిపరేటరీలో 13:1, మిడిల్ స్థాయిలో 17:1, సెకండరీ స్థాయిలో 21:1గా నమోదైంది. మొత్తం పరిమాణం: దేశంలో 14.71 లక్షల పాఠశాలలు ఉండగా, 24.69 కోట్ల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. డిజిటల్ యుగంలో గురువు ప్రాధాన్యం సాంకేతికత, కృత్రిమ మేధస్సు (ఏఐ) ఎంత వేగంగా విస్తరించినా ఉపాధ్యాయుడి అవసరం తగ్గదని, సమాచారాన్ని వివక్షణతో ఎలా ఉపయోగించాలో నేర్పే మార్గదర్శిగా ఉపాధ్యాయుడే నిలుస్తారని లింగంపల్లి దయానంద్ స్పష్టం చేశారు. మార్పులు, ర్యాంకులతో పాటు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, ప్రశ్నించే తత్వం, నైతిక విలువలు పెంపొందించడం గురువుకే సాధ్యమవుతుందని వివరించారు. ఎదురవుతున్న సవాళ్లు – పరిష్కార మార్గాలు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న బోధనేతర పనిభారం, డిజిటల్ డేటా నిర్వహణ, విద్యార్థుల్లో మారుతున్న ఏకాగ్రత స్థాయిలు ప్రధాన సవాళ్లుగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యా వ్యవస్థలో చేపట్టాల్సిన మార్పులను ప్రతిపాదించారు: ఉపాధ్యాయులకు బోధనేతర పనిభారాన్ని తగ్గించి, బోధనపై దృష్టి పెట్టే వాతావరణం కల్పించాలి. నిరంతర వృత్తిపరమైన శిక్షణ, మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్‌కు ప్రాధాన్యతనివ్వాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థి వికాసానికి కృషి చేయాలి. "ఉపాధ్యాయుడు వెలిగించే జ్ఞానదీపం ఒక వ్యక్తిని మాత్రమే కాక, సమాజాన్ని, దేశాన్ని వెలిగిస్తుంది" అని పేర్కొంటూ, కేవలం పూలు, శాలువాల సన్మానాలకే పరిమితం కాకుండా ఉపాధ్యాయులు చూపిన మార్గంలో నడవడమే వారికిచ్చే నిజమైన గౌరవమని లింగంపల్లి దయానంద్ పిలుపునిచ్చారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



-నంగునూరులో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ

నంగునూరు, సెప్టెంబర్ 4(తెలంగాణ పత్రిక):

శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. అనంతరం యాదవ సంఘం నాయకులు, యువత, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. శ్రీకృష్ణుడి నామస్మరణతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా కొనసాగిన ర్యాలీ ప్రజలను ఆకట్టుకుంది. శ్రీకృష్ణుడి బోధనలు, ధర్మ పరిరక్షణ, సమాజ ఐక్యత, సోదరభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. యాదవ సమాజం ఐక్యతను మరింత బలోపేతం చేసుకుంటూ, సామాజిక అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు అన్నారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంతో నంగునూరులో పండుగ వాతావరణం నెలకొంది. యువత ఉత్సాహంగా పాల్గొనడంతో బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# గణేష్ ఉత్సవాలు హిందూ ఐక్యతకు ప్రతీక

-ఘనంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలి

-భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 4:

వినాయక చవితి సందర్భంగా నిర్వహించే 11 రోజుల గణేష్ ఉత్సవాలు హిందువుల ఐక్యత, సామరస్యానికి ప్రతీకలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్ అన్నారు. రానున్న గణేష్ ఉత్సవాలను కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో ఘనంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు, అధికారులు, హిందూ సంఘాలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. చింతల్‌లోని జై కన్వెన్షన్ బ్యాంక్వెట్ హాల్‌లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో డివిజన్ కమిటీల విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సమితి సెంట్రల్ కమిటీ కార్యదర్శి రమేష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో గత 49 ఏళ్లుగా గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిం



చడంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కీలకపాత్ర పోషిస్తోందన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దేవాలయాలు, గణేష్ మండపాల నిర్వాహకులు, హిందూ సంఘాలు, కాలనీ పెద్దలతో సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. అన్ని డివిజన్లలో కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి హిందువుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఆకుల సతీష్ మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా మండపాల నిర్వాహకులు, అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అసెంబ్లీ పరిధిలో 8 మంది కో-కన్వీనర్లు, 11 మంది డివిజన్ కన్వీనర్లను నియమించడంతో పాటు డివిజన్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే 9 నిమజ్జన పాయింట్ల వద్ద ప్రత్యేక బాధ్యులను నియమించి అధికారులతో సమన్వయం చేస్తున్నామని వివరించారు. ఉత్సవాల సందర్భంగా రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన ఏర్పాట్లను ఈ నెల 10వ తేదీలోపు పూర్తి చేయాలని అధికారులను కోరినట్లు సతీష్ తెలిపారు. గణేష్ మండపాల ఏర్పాటుతో పాటు విద్యుత్, పోలీస్ అనుమతుల విషయంలో నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్లు జై శంకర్, కట్ట కుమార్, పులి బలరాం, గరిగే శేఖర్, అరుణ్‌రావు, మల్లారెడ్డి, మహిళా ఇన్‌చార్జి సుహాసిని శక్తి, లీగల్ ఇన్‌చార్జి శివానంద్, కో-ఇన్‌చార్జి కోడి ఆదిత్య, డివిజన్ కన్వీనర్లు పొలబోయిన శ్రీనివాస్, కృష్ణారెడ్డి, సతీష్ సాగర్, నాగరాజు, విఘ్నేష్ ముదిరాజ్, రామ్‌సాయి యాదవ్, శంకర్, పరుశు వేణు, మాధవులు, శరత్‌గౌడ్, పెద్దలు కంది శ్రీరాములు, వేణుగోపాల్, వేణుగౌడ్‌తో పాటు వివిధ డివిజన్ల కో-కన్వీనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమి భూమి




సారంగాపూర్, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగపేట గ్రామంలో 11 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేసి 56 లక్షలతో రంగపేట ఆలూరు వయా బతుకమ్మ కుంట ఫార్మేషన్ రోడ్డును ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించారు. గ్రామానికి చెందిన బోయిని పల్లవి మల్లేష్ బెక్కం అనిత శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపి చీరను కానుకగా ఎమ్మెల్యే అందజేశారు. కొనాపూర్ గ్రామంలో దొంగరి గంగవ్వ శంకర్ ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై చీర కానుకగా అందజేసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నీరజ సర్పంచ్ ఏదుల శేఖర్ ఉప సర్పంచ్ నరేష్ సర్పంచులు సొల్లు సురేందర్ చేకూట అరుణశేఖర్ కొలపాక రాధారాజు మ్యాకల శేఖర్ పల్లపు మాధవి బాపిరాజు మల్యాల జ్యోతిశ్రీనివాస్ రుశేంద్రశంకర్ రెడ్డి డిఈ మిలింద్ ఏఈలు విశ్వేందర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి మద్దెల ఆనంద్ రాజ్ రాజేందర్ రెడ్డి శేఖర్ గౌడ్ కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణ భద్రతకు సీసీ కెమెరాలే ప్రధానం

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్

బీరుపూర్, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల గ్రామ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మైక్ సెట్ ను గ్రామ పాలకవర్గం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేరాల నియంత్రణకు కమ్యూనిటీ భద్రతకు సీసీ కెమెరాలు చాలా ప్రధానమని పేర్కొన్నారు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న ఘటనలను కూడ ముందే గమనించి నివారించడానికి కెమెరాలు మైక్ సెట్ తోడ్పడతాయని అన్నారు. పంచాయతీ కార్యాలయం స్థలాలు ముఖ్యమైన కూడళ్ల వద్ద కెమెరాలు ఉండటం వల్ల ఎవరైనా దుష్ప్రవర్తన



చేయడానికి భయపడతారని దీని వల్ల గ్రామంలో శాంతి భద్రతలు మెరుగుపడతాయని తెలిపారు. కేవలం ప్రభుత్వం మాత్రమే కాకుండ గ్రామస్థులు కూడా తమ ఇళ్ల ముందు వ్యాపార సంస్థలు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఇది మొత్తం గ్రామానికి భద్రతా వలయాన్ని ఏర్పరుస్తుందని




అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలమట్ల హరీష్ ఉప సర్పంచ్ జితేందర్ పాక్స్ చైర్మెన్ నవీన్ రావు ఆలయ చైర్మెన్ చీర్నెని శ్రీనివాస్ నాయకులు మహిపాల్ రెడ్డి నారపాక రమేష్ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలి

నంగునూరు, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):

ఈనెల 7న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో మాదిగల సమస్యలను ప్రస్తావించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్ధిపేట నియోజకవర్గ ఇంఛార్జి, జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ కోరారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ మాదిగలపై ప్రేమ ఉన్న రాజకీయ పార్టీలు అసెంబ్లీలో వారి సమస్యలపై మాట్లాడాలని కోరారు. చేవెళ్ల డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయాలన్నారు. దళితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. ఎస్సీలకు కేటాయించిన



నిధులను వారి సంక్షేమానికే ఖర్చు చేయాలని అన్నారు. నిధులను పక్కదారి పట్టిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు కీలక సేవలు అందించారని గుర్తుచేశారు. వారి సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.25 వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. మాదిగల సమస్యలపై ఇప్పటికే సిద్ధిపేట జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. చేవెళ్ల డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అక్టోబర్‌లో హైదరాబాద్‌లో మహాగర్జన నిర్వహిస్తామని హెచ్చరించారు. మాదిగల సత్తా ఏమిటో ప్రభుత్వానికి చూపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నరసింహులు, మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, పల్లాటి రాజు, దేవులపల్లి సురేష్, బాలయ్య, కనకయ్య, రాములు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు

-తహసిల్దార్ రాచకట్ల సురేష్




ఇల్లంతకుంట సెప్టెంబర్ 4 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో తహసిల్దార్ రాచకట్ల సురేష్ శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఈ నెల 5,6,9,12,13 తేదీలలో ప్రతి పోలింగ్ బూత్ లలో స్పెషల్ క్యాంపెయిన్ డే (ప్రత్యేక ప్రచార దినోత్సవం) నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ 5 రోజుల పాటు ప్రతి బి ఎల్ ఓ పోలింగ్ బూత్ లలో అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారు ఫారం-6 పూరించి, ఏజ్ ప్రూఫ్ జత చేసి కొత్త ఓటు నమోదు చేసుకోవచ్చుని, ఎవరైనా చనిపోతే వారి ఓటు తొలగించుటకు ఫారం-7 పూరించి ఇవ్వాలని తహసిల్దార్ సూచించారు.

# చిన్నారి అగస్త్య నారాయణ్‌కు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఆశీస్సులు




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 4:

గాజులరామారంలోని సత్య గౌరీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన చిన్నారి మంత్రి అగస్త్య నారాయణ్ తొలి పుట్టినరోజు వేడుకలకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారి అగస్త్య నారాయణ్‌ను వారు ఆశీర్వదించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సూరారం 129వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మనవడు అగస్త్య నారాయణ్ తొలి పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ కార్పొరేషన్ సభ్యుడు బాలమల్లు కూడా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి అగస్త్య నారాయణ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదగాలని నాయకులు ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులు, నాయకులు చిన్నారితో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌పీఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

-కృష్ణుడు, రాధ వేషధారణలో చిన్నారుల సందడి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 4:




భక్తిభావం, ఆనందోత్సాహాల నడుమ ఎస్‌పీఆర్ గ్లోబల్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో అలరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల కృష్ణుడు, రాధ వేషధారణలు, వారి నృత్య ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విద్యార్థులకు శ్రీకృష్ణుడి జీవితం, బోధనలు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యాన్ని వివరించారు. పండుగల ద్వారా చిన్నారుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవచ్చని పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎల్. రమణ జన్మదినం సందర్బంగా శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు



జగిత్యాల, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):

శాసన మండలి ఉపనేత ఎమ్మెల్సీ ఎల్. రమణ 65వ జన్మదినం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గాయిత్రి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్వామి వారికి ఎమ్మెల్సీ ఎల్ రమణ పేరు మీద ప్రత్యేక సంకల్పం అర్చనలు జరిపించారు. బహుజన నేతగా ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఎల్. రమణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా స్వామి వారిని ప్రార్థించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు స్థానికులకు తీర్థ ప్రసాదాలు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం బాధ్యులు ప్రముఖులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 04

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ఇటీవల మృతి చెందిన కళ్యాణం శంకరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5 వేల మంది రూపాయలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తలసాని వేంకట చల్మ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్, నిజామోద్దీన్,వార్డు సభ్యులు సందడి పర్వత్ రెడ్డి,మహమ్మద్ సికిందర్, జిడిగ రామ్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దున్న భాస్కర్, మాజీ వార్డు సభ్యులు ఆదిరాల వెంకటయ్య,బాలకృష్ణ గౌడ్,నాయకులు గంజి వజ్ర లింగం,పోలే రవి, గొల్ల పెంటయ్య,మార్గాల రవి, కళ్యాణం రత్నం, సోషల్ మీడియా ఇంచార్జి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, మేకల స్వామి, మోటపురం యశ్వంత్,శంభు లింగం,రెమో వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ

-తెలంగాణ ఆధ్వర్యంలో "టీచర్స్ఎక్స్పోజర్లివిజిట్లి అండ్ఎడ్యు కేషనల్ లిఎక్స్చేంజ్ ప్రోగ్రాం.



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 04:

జపాన్ దేశంలో విద్యా వ్యవస్థను అధ్యయనం చేయడానికి ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలం లోని జడ్పీహెచ్ఎస్ రామన్నగూడెం పాఠశాల హెడ్మాస్టర్ కొయ్యడ మల్లయ్య ఈనెల 06.09. 2026 నుండి 12.09.2026 వరకు జపాన్ దేశంలో పర్యటించి అక్కడ ఉన్నటువంటి పాఠశాల విద్యా వ్యవస్థను పరిశీలించి, పరిశోధన చేసి రావడానికి 40మంది సభ్యుల



బృందంతో జపాన్బయలుదేరుతున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈ నవీన్ నికోలస్, అసిస్టెంట్ డైరెక్టర్ లింగయ్య , ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ జి.రమేష్ లు, ఎస్సీఈఆర్టీ హైదరాబాదులో ఈనెల 2వ తారీఖు నాడు వీరందరికీ వీసాలు అందజేసారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పాఠశాల విద్యను అభివృద్ధి చేయడానికి నూతన పద్ధతులను, విధి, విధానాలను, అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసి రావాలని సూచించారు, జపాన్ పర్యటనకు వెళ్లే బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలను వంచించిన కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు







-ఆరు హామీల పేరుతో అధికారంలోకి వచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్నారు.
-రైతులు, వృద్ధులు, మహిళల సంక్షేమాన్ని విస్మరించారు.
-దమ్మపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటా వార్పు నిరసన
-పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఉప్పల వెంకటరమణ.

తెలంగాణ పత్రిక దమ్మపేట, సెప్టెంబరు 4

ఆరు హామీల పేరుతో ప్రజలకు అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేస్తోందని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మెచ్చా నాగేశ్వరరావు, నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్చార్జి ఉప్పల వెంకటరమణ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ దమ్మపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటా--వార్పు నిరసన నిర్వహించారు. రోడ్డుపైనే పొయ్యిలు ఏర్పాటు చేసి వంటలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్ పాలనలోనే సంక్షేమం కేసీఆర్ పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి వంటి పథకాలు అందాయని మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. గిరిజనుల చిరకాల కోరిక అయిన పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని, మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని ఆరోపించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులను కూడా పూర్తి చేయలేకపోతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

### హామీలు అమలు చేయకుండా మోసం

వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందని ఉప్పల వెంకటరమణ మండిపడ్డారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఇస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. ఒక్కో వృద్ధుడికి రూ.82,500, దివ్యాంగులకు రూ.66 వేల చొప్పున ప్రభుత్వం బకాయి పడిందని తెలిపారు. కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. రైతుబంధు కింద రైతులకు రూ.2,936 కోట్ల బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం దగా చేస్తోందని ఆరోపించారు. నిరుద్యోగ భృతి, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హామీలను కూడా విస్మరించిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. దమ్మపేట మండలంలోని స్థానిక సమస్యలను పరిష్కరించాలని, 1/70 చట్ట నిబంధనలను కాపాడాలని, పామాయిల్ పరిశ్రమ ఏర్పాటుపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు, మండల మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండగట్టు దేవస్థానంలో నూతన మొబైల్ టవర్ ను ప్రారంభించిన

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

జగిత్యాల, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఇండస్ టవర్స్ సంస్థ వారిచే ఏర్పాటు చేయబడిన నూతన మొబైల్ టవర్‌ను చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ మొబైల్ టవర్ అందుబాటులోకి రావడం ద్వారా దేవస్థానంకు విచ్చేసే భక్తులకు స్థానిక ప్రజలకు మెరుగైన మొబైల్ నెట్‌వర్క్ మరియు కమ్యూనికేషన్ సదుపాయాలు అందుబాటులోకి



రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి అంజనా రెడ్డి దేవస్థాన సిబ్బంది



తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ ఈధమ్మ తల్లి, మాంధాతల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

-ఆలయ నిర్మాణానికి ఒక లక్ష పది వేల రూపాయల చెక్కును అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 04

చారకొండ మండలం దొడ్లపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఈధమ్మ తల్లి, మాంధాతల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో భాగంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కోసం రూ.1,10,000/- సహకారాన్ని అందించారు.



గ్రామాల్లో ఆధ్యాత్మికత, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తానని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు ఆర్థిక సహకారం అందించిన రాఘవేందర్ రెడ్డికి దొడ్లపల్లి



గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ మధు, మాజీ ఉప సర్పంచ్ మాధవ రెడ్డి, వార్డు సభ్యులు నరేష్, బాష, సీనియర్ నాయకులు సిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణతో పాటు భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుని గా అవార్డు అందుకున్న నునావత్ రాజు

జగిత్యాల, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) జగిత్యాల జిల్లా శాఖ వ్యాస పూర్ణిమ గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించాల్సిన గురువందనం కార్యక్రమం గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా శాఖ అధ్యక్షుడు బోయినపెల్లి ప్రసాద్ రావు అధ్యక్షతనలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో గల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రదానం చేసి మెమొంటోలు ప్రశంస పత్రాలు అందజేశారు. కోరుట్ల గడి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నునావత్ రాజు పాఠశాల అభివృద్ధి విద్యార్థుల సంఖ్య పెంపు నాణ్యమైన విద్య అందించడం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేస్తున్న విశేష కృషిని దృష్టిలో పెట్టుకుని జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా ఎంపిక చేయడంతో



ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా విద్యాధికారి కె. రాము తపస్ రాష్ట్ర అధ్యక్షుడు వి. రాజశేఖర్ జిల్లా శాఖల అధ్యక్షడు బోయినపల్లి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి రాజేశం మహిళ కన్వీనర్ కస్తూరి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేసి మెమొంటో ప్రశంసా పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూనావత్ రాజు మాట్లాడుతూ నిబద్ధతతో పని చేసుకుంటూ పోతే తప్పకుండా తగిన గుర్తింపు లభిస్తుందని అవార్డులు బాధ్యతను క్రమ శిక్షణను మెలగాలనే సందేశాన్ని ఇస్తాయని అన్నారు. ఈ అవార్డుకు ఎంపిక చేసి ప్రదానం చేసిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళల ర్యాలీతో దద్దరిల్లిన ఏటూరునాగారం







**-వంటావార్పుతో ధర్నా చౌక్ దిగ్బంధం.**
**-బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 04: తెలంగాణలో అవినీతి, అక్రమాలే రాజ్యమేలుతున్నాయని బీ.ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు అన్నారు. బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల మోసపూరిత పాలనపై బీఆర్ఎస్ నాయకులు ప్రజలను చైతన్య పరుస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం ఏటూరునాగారం మండలం లోని మహిళలతోపాటు స్థానిక మహిళలు సైతం అధిక సంఖ్యలో తరలివచారు.ఓడగూడెం నుంచి చేపట్టిన ర్యాలీ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపము వరకు సుమారు మూడు కిలో మీటర్ల మేర కొనసాగింది. బస్టాండ్ సమీపంలోని ధర్నా చౌక్ వద్ద మహిళలు తో పాటు బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై వంటావార్పు చేపట్టి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనరసింహారావు మాట్లాడారు... కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం అని అన్నారు. మహిళల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుందని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు చేసిందేమిటో నిరూపించాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిర్లక్ష్యం చేయడానికి గల కారణాలను చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

**హామీల లెక్క చెప్పకుండా ర్యాలీలెందుకు..**

కాంగ్రెస్ ప్రభుత్వం,మంత్రి సీతక్కపై లక్ష్మీ నరసింహారావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, అనేక డిక్లరేషన్లు అని చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు.33 నెలలు గడిచినా నేటికీ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. ప్రజలకు హామీల లెక్క చెప్పాల్సిన ప్రభుత్వం గత ప్రభుత్వాన్ని తిట్టడానికే, ర్యాలీలు చేయడానికే పరిమితమైందని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పే బాధ్యత కాంగ్రెస్ దేనని వారు నిప్పులు చెరిగారు.

**10 ప్రశ్నలతో మంత్రి సీతక్కకు సవాల్**

ఏటూరునాగారం ప్రజలకు ఇచ్చిన హామీలపై మంత్రి సీతక్క సమాధానం చెప్పాలని లక్ష్మీ నరసింహారావు డిమాండ్ చేస్తూ 10 ప్రశ్నలను సంధించారు. ఏటూరునాగారం ను రెవెన్యూ డివిజన్ కే సీ ఆర్ ప్రకటించినప్పటికి నేటికి కార్యరూపం దాల్చలేదని అన్నారు.ఏజెన్సీ ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలని పేర్కొన్నారు. నూతన బస్టాండ్ తోపాటు డిపో నిర్మాణం ఎక్కడ అని అన్నారు.ఆధునిక బస్టాండ్, డిపో నిర్మిస్తామని చెప్పి మూడేళ్లు గడిచినా శంకుస్థాపన కూడా చేయకపోవటం తోపాటు వాటికి నిధులు, టెండర్లు కూడా వేయలేదని ఆరోపించారు. గోదావరి కరకట్ట ఎప్పుడు జరుగుతుందని,గోదావరి వరదల్లో ప్రజల ఇళ్లు మునిగిపోతున్నాయని, ప్రతి యేటా ఎస్టిమేట్లు మార్చడం తప్ప కరకట్ట నిర్మాణానికి ఏం చేశారని ప్రశ్నించారు. రైతుకు గిట్టుబాటు ధర ఏమైందని అన్నారు.యూరియా కోసం రైతులు క్యూలలో నిలబడాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందని అన్నారు.రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ లెక్కలేమైనట్టని అన్నారు.కమలాపూర్ ఫ్యాక్టరీ పై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాటం చేసిన సీతక్క నేడు అధికారంలోకి వచ్చి 33 నెలలుగా గడిచినప్పటికి ఎందుకు తెరవలేదని ప్రశ్నించారు.స్థానిక గిరిజన యువతకు ఉపాధి ఎప్పుడు అందిస్తారో చెప్పాలని అన్నారు. రూ.500 గ్యాస్ లెక్కలేమైనట్టని అన్నారు. ఎంతమంది మహిళలకు సబ్సిడీ అందిందని, ప్రకటనలు చేయకుండా , లబ్ధిదారుల జాబితా విడుదల చేయాలని కోరారు. పోడు పట్టాలకు పరిష్కారం ఎప్పుడో అని అన్నారు.ఆదివాసీల జీవనాధారమైన పోడు భూముల సమస్యపై అసెంబ్లీలో ఎందుకు చర్చించరని,కేసీఆర్ హయాంలో పట్టాలిచ్చి ఆదుకుంటే మీరేం చేశారని ఆయన ప్రశ్నించారు. ఐటీడీఏ నిర్వీర్యమైనప్పటికి గిరిజన మంత్రిగా ఉండి ఐటీడీఏను బలోపేతం చేయకుండా ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పెన్షన్ల తోపాటు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఎందుకు ఆగిపోయాయని అన్నారు. 33 నెలల పాలన తర్వాత కూడా ప్రతి సమస్యకు గత ప్రభుత్వాన్ని కారణం గా చూపడం సరైనది కాదని, కాంగ్రెస్ మోసాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.

**ములుగులో జనతా గ్యారేజ్ ఉంది**

ములుగు నియోజకవర్గంలో దొరలు,గడీల పాలన అనటం సరైంది కాదని,మాది జనతా గ్యారేజ్ అని లక్ష్మీ నరసింహారావు అన్నారు.బడుగు, బలహీన వర్గాలతో పాటు పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలపై ముందుండి పోరాడుతామని తెలిపారు. ములుగు ప్రజలను దోచుకునే నాయకులకు, సమస్యలను నిర్లక్ష్యం చేసే రాజకీయాలకు రాజకీయంగానే గట్టి రిపేర్లు చేస్తామని గట్టిగ సమాధానం ఇచ్చారు.విమర్శలు చేయటం కాదని,హామీల లెక్కలు చెప్పాలని అన్నారు.

**ఫ్లెక్సీలు,బ్యానర్లు తొలగించడం సిగ్గుచేటు**

ప్రజా సమస్యలను గాల్లో వదిలి తెలంగాణలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పై తమ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టే కార్యక్రమంలో భాగంగా ఏటూరునాగారం లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బ్యానర్లను పోలీస్ అధికారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు తొలగించడం సిగ్గుచేటు అని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు పండిన తమ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలు ఆగవని,తమకు ప్రజా మద్దతు ఉందని అన్నారు. అనంతరం వంటావార్పు వద్ద కు చేరుకొని కార్యకర్తలకు,మహిళలకు వడ్డించారు. ఏది ఏమైనప్పటికీ ఏటన్నవరం మండల కేంద్రంలో గులాబీ సైన్యం ఉగ్రరూతలూగింది.ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి, ముఖ్య నాయకులు పోరిక గోవింద్ నాయక్,తాటి కృష్ణ,భూక్య జంపన్న,గడదాసు సునీల్ కుమార్, కాకులమర్రి శ్రీలత, కాజా పాషా,ఎండి సర్దార్ పాషా, కాకుల మర్రి ప్రదీప్ రావు, తుమ్మ మల్లారెడ్డి,కాక వెంకటేశ్వర్లు,అంతటి విజయ నాగరాజు, తూరం పద్మ, ఈసం స్వరూప,పోరిక సరితా శ్రీనివాస్, రామ్మూర్తి, మాదరి రామయ్య, కర్ర రవీందర్,తాడు రఘు, కుమ్మరి చంద్రబాబు,శుభల సమ్మయ్య, కుడు ముల లక్ష్మీనారాయణ, చిన్నికృష్ణ, లకావత్ నరసింహ నాయక్, మసర గాని వినయ్ కుమార్, బైకాను ఓదెలు,కోళ్ల వెంకన్న, కోయిల మహేష్, కోయిల లక్ష్మి, బండి లక్ష్మి,కొమరం ధనలక్ష్మి, దనపనేని కిరణ్,జాడి బోజారావు, ఎలవర్తి శ్రీనివాసరావు, చిట్టిమల్ల సమ్మయ్య,రాజు యాదవ్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు బోడా శంకర్,మాదరి రాంబాబు, ఆతుకూ రి రాంబాబు, కొండగుర్ల లక్ష్మణ్, ఇట్టెం రాంబాబు, వావిలాల రాంబాబు, రామకృష్ణ, ఆనంద్, వావిలాల మోహన్, వలస సత్యం,ఏనుగు మహేష్,మోహన్ నాయక్,తుక్కాని శ్రీనివాస్, పప్పు వెంకట్ రెడ్డి, ఎండి కుర్బాన్, అలీ,ఎడ్లపల్లి నరసింహారావు, మూగల రమేష్, నిమ్మగడ్డ ప్రవీణ్తోపాటు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కసిరెడ్డి వ్యాఖ్యలకు యడ్మ సత్యం కౌంటర్



**-"240 డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించలేదా?" అంటూ ఎమ్మెల్యేకు ప్రశ్న...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 04 నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో రాజకీయ విమర్శలు హీటెక్కాయి. బీఆర్ఎస్ హయాంలో కల్వకుర్తి నియోజకవర్గంలో నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదంటూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం కౌంటర్ ఇచ్చారు. కల్వకుర్తిలో నిర్వహించిన మీడియా సమావేశంలో యడ్మ సత్యం మాట్లాడుతూ.. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోనే 240 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించామని తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలు వాస్తవ విరుద్ధమని అన్నారు. అంతేకాకుండా కసిరెడ్డి నారాయణరెడ్డి గతంలో బీఆర్ఎస్ పార్టీలోనే ఉండి తొమ్మిదేళ్ల పాటు ఎమ్మెల్సీగా కొనసాగారని యడ్మ సత్యం గుర్తు చేశారు. 2023 ఎన్నికలకు కొద్దిరోజుల ముందు కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. "ఒక్క ఇల్లు నిర్మించినా రాజీనామా చేస్తానని కసిరెడ్డి గతంలో అన్నారు. కల్వకుర్తిలో 240 డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించాం.. మరి 240 సార్లు రాజీనామా చేస్తారా?" అంటూ యడ్మ సత్యం ఘాటు వ్యాఖ్యలు చేశారు.కల్వకుర్తి అభివృద్ధిపై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై వాస్తవాలను ప్రజల ముందుంచేందుకే మీడియా సమావేశం నిర్వహించినట్లు యడ్మ సత్యం తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి అభివృద్ధిపై ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.

## పెంబట్లలో బీఆర్ఎస్ వంటా వార్పు



సారంగాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 4: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం సారంగాపూర్ మండలం పెంబట్లలో వంటా వార్పు, నిరసన ర్యాలీ నిర్వహించారు.వివిధ గ్రామాల నుంచి వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు.పెంబట్ల గ్రామ శివారు నుంచి రాజ రాజేశ్వరస్వామి ఆలయం వరకు బీఆర్ఎస్ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించి,ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రోడ్డుపై వంటా వార్పు నిర్వహించి బైఠాయించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావా వసంత సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలకు రూ.2,500, పెన్షన్ల పెంపు, కళ్యాణలక్ష్మికి తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు వంటి హామీలను ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ హయాంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేశామని పేర్కొంటూ, రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. కాంగ్రెస్‌ను ఖతం చేసేందుకే రేవంత్‌రెడ్డి ఆ పార్టీలో చేరారని, చంద్రబాబు డైరెక్షన్‌లో పాలన సాగుతోందని ఆయన ఆరోపించారు.దావ వసంత సురేష్ మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు, వృద్ధులు, రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హయంలోనే సంక్షేమ పథకాలు

**-మండల అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య**



ముధోల్:04సెప్టెంబర్(తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి 1000 కావడంతో కార్యకర్తలతో కలిసి సంబరాలను చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ... సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా,మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి 200 యూ నిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఇంది రమ్మ ఇండ్లు వంటి పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు యేప్రభుత్వం కూడా ఇలాంటి పథకాలను అందించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ముధో ల్ మండలంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగు తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్, సర్పంచ్ లు రుచిత దిగంబర్,జైశ్రీ కాంత్ రావు,నిర్మల్ జిల్లా సెక్రటరీ బాసీర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు విశ్వంబర్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ సురేం దర్రెడ్డి,మాజీ సర్పంచ్ లు రామ్ రెడ్డి, సాయినాథ్,గౌతమ్, రాజేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లు మాక్దూమ్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు విట్టల్ కాంబ్లె,సంజు,అభిద్, అఫ్రోజ్, దర్మేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కా ర్యకర్తలు,నూతన కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**-జీవనోపాధి కోసం రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేత...**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 04 కల్వకుర్తి మండలం ముకురాల గ్రామానికి చెందిన సంకి నిరంజన్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న ఆయన అనారోగ్యం కారణంగా ఆదాయం నిలిచిపోవడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది.ఈ విషయం తెలుసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మానవతా దృక్పథంతో కుటుంబానికి అండగా నిలిచారు. కుటుంబ జీవనోపాధికి రూ.1,00,000 ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో నిరంజన్ భార్య శివలీలకు అందజేశారు.కష్టకాలంలో అండగా నిలిచిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి సంకి నిరంజన్, శివలీలతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, శరత్, నరసింహ, కృష్ణయ్య, జంగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పట్టాలకు అధికారుల ఆసరా ప్రభుత్వ భూముల్లో గిరిజనేతరుల పాగా

-అక్రమ పట్టాల పై చర్యలు తీసుకోవాలి. గోండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనేం ప్రతాప్..
-అధికారులకి ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యమే.
-పట్టింపే లేని మండల రెవెన్యూ అధికారి.



వెంకటాపురం.( నూగురు) సెప్టెంబర్ 4. తెలంగాణ పత్రిక : :

వెంకటాపురం మండలం లో వలస గిరిజనేతరుల అక్రమ పట్టాలు రద్దు చేయాలని,గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనేం ప్రతాప్ డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్,ఎం,బి గెస్ట్ హౌస్ ఆవరణలో గోండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ హాజరై మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరుల భూబదలాయి ంపులు నిరోధించే 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ భూములు గిరిజననేతర్ల పరం కాకూడదు అనే ఉద్దేశంతో అనాటి ప్రభుత్వాలు తెచ్చిన,ఎల్ టి ఆర్,1/70,పిసా చట్టాలను రెవిన్యూ అధికారులు ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు.వెంకటాపురం మండలం మరికల(జెడ్)లో అనేక భూ అక్రమాలు జరిగాయని,వాటికి నిదర్శనంగా సర్వేనెంబర్ 123,122,120 గల సర్వే నెంబర్లు గిరిజనేతరులకు వందల ఎకరాల అక్రమ పట్టాలు చేశారని పూనెం ప్రతాప్ అన్నారు.డిజిటల్ రికార్డులు తారుమారు చేస్తూ, భూభారతిలో డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ తో నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరుల పేర్లను నమోదు చేస్తూ అధికారులే అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.తప్పుడు పత్రాలతో 1/70 నిబంధనలు ఉల్లంఘించి భూమి హోక్కుపత్రాలు పొందారని,ఇది రెవెన్యూ అధికారులకి తెలిసిన ఎందుకు మౌనం వహిస్తున్నారని,ఇది చాలా సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు.ఈ అక్రమ పట్టాల విషయమై మండల రెవెన్యూ అధికారికి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదని ఆయన మండిపడ్డారు.త్వరలో ఈ విషయమై హైకోర్టు పిటిషన్ దాఖలా చేసి పట్టా మార్పిడి సవాల్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటి రాజేష్,తాటి లక్ష్మయ్య, భీమయ్య, సిద్దు, చంటి, కొమరయ్య, రమేష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

-శ్రీరామ గణేష్ మండలి ఆధ్వర్యంలో



పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4.

పోతంగల్ మండల కేంద్రంలోని కల్లూరు గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శ్రీరామ గణేష్ మండలి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ వేడుకలను పురస్కరించుకుని గ్రామంలో భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహం యువకులకు గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు ఆనంద ఉత్సవాలతో చిన్నారులు ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారి కృష్ణులు, రాధల ముద్దులొలికే అభినయాలు గ్రామస్థులను అలరించాయి. అనంతరం నిర్వహించిన సాంప్రదాయ ఉట్టి కొట్టే కార్యక్రమం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువకులు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని కొట్టడానికి పోటీపడటంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో శ్రీరామ గణేష్ మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు.

# 9 రోజుల పాటు చీకటిలోనే.. చివరకు ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు..



ఊహించని ప్రకృతి విపత్తు.. చుట్టూ ఎటుచూసినా మట్టి, బండరాళ్లు.. బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన పరిస్థితి.. అయినా ప్రాణాలపై ఆశ వదులుకోలేదు. చివరకు దాదాపు తొమ్మిది రోజుల తర్వాత సొరంగం నుంచి ఇద్దరు కార్మికులు సజీవంగా బయటపడటంతో నేపాల్‌లో అద్భుత ఘటన చోటుచేసుకుంది. రసువా జిల్లాలోని అప్పర్ త్రిశూలి–3ఏ జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్న ఇద్దరిని శుక్రవారం (సెప్టెంబర్ 04) నేపాల్ ఆర్మీ, ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ బృందాలు సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయి.ఖాట్మండు: ఊహించని ప్రకృతి విపత్తు.. చుట్టూ ఎటుచూసినా మట్టి, బండరాళ్లు.. బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన పరిస్థితి.. అయినా ప్రాణాలపై ఆశ వదులుకోలేదు. చివరకు దాదాపు తొమ్మిది రోజుల తర్వాత సొరంగం నుంచి ఇద్దరు కార్మికులు సజీవంగా బయటపడటంతో నేపాల్‌లో అద్భుత ఘటన చోటుచేసుకుంది. రసువా జిల్లాలోని అప్పర్ త్రిశూలి–3ఏ జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగంలో చిక్కుకున్న ఇద్దరిని శుక్రవారం (సెప్టెంబర్ 04) నేపాల్ ఆర్మీ, ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ బృందాలు సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయిరక్షించిన వారిని మెకానికల్ ఫోర్‌మ్యాన్ సంజయ్ సాహ్, మెకానికల్ సూపర్‌వైజర్ కబీర్ మహర్జన్‌గా అధికారులు గుర్తించారు. వీరిద్దరూ సుమారు 170 మీటర్ల లోతులో సొరంగంలో చిక్కుకుపోయినట్లు నేపాల్ ఆర్మీ అధికారులు తెలిపారు. తొలుత సంజయ్ సాహ్‌ను బయటకు తీసుకువచ్చిన రక్షణ బృందం.. ఆ తర్వాత కబీర్ మహర్జన్‌ను కూడా సురక్షితంగా బయటకు తీసింది

**.మేం ఉన్నాం.. భయపడకండి'..!**

ఆగస్టు 26వ తేదీన బోటేకోషి నదీ పరివాహక ప్రాంతంలో భారీ వరదలు, మంచు–రాళ్ల ప్రవాహం సంభవించిన తర్వాత పలువురు కార్మికులు సొరంగాల్లో చిక్కుకుపోయారు. రక్షణ చర్యలు కొనసాగుతున్న సమయంలో శుక్రవారం తెల్లవారుజామున సొరంగం లోపలి నుంచి మనుషుల మాటలు వినిపించడం రక్షకుల్లో కొత్త ఆశలు నింపింది.

రక్షణ బృందాలు సొరంగం లోపల ఉన్నవారికి.. "భయపడకండి.. మిమ్మల్ని రక్షించేందుకు మేం వచ్చాం" అని కేకలు వేయగా.. లోపలి నుంచి "సరే" అంటూ సమాధానం వచ్చినట్లు ఎంపీ, ఇంజనీర్ శ్రీరామ్ న్యుపానే వెల్లడించారు. ఒకరి కంటే ఎక్కువ మంది సజీవంగా ఉన్నట్లు నిర్ధారణ కావడంతో నేపాలీ సైన్యం, సాయుధ పోలీసు బలగాలు సహాయక చర్యలను మరింత ముమ్మరం చేశాయి.

**మట్టిలో కూరుకుపోయినా.. ప్రాణాలతో బయటకు!**

సొరంగంలో భారీగా మట్టి, రాళ్లు పేరుకుపోవడంతో అక్కడికి చేరుకోవడం రక్షణ బృందాలకు అత్యంత సవాలుగా మారింది. ప్రత్యేక పరికరాలు, భారీ యంత్రాలను ఉపయోగిస్తూ రక్షణ చర్యలు చేపట్టారు. చివరకు సొరంగంలోని చిక్కుముడిని ఛేదించి ఇద్దరినీ బయటకు తీసుకువచ్చారు. రక్షించిన ఇద్దరినీ వైద్య పరీక్షల కోసం తరలించారు. సంజయ్ సాహ్‌కు స్వల్ప గాయాలు కాగా, కబీర్ మహర్జన్ చేతులు, కాళ్లు కదలించలేని స్థితిలో ఉన్నట్లు సమాచారం. వారిని చికిత్స కోసం ఖట్మండుకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

**ఇంకా పలువురు చిక్కుకున్నారా?**

ఇద్దరు సజీవంగా బయటపడటంతో రక్షణ బృందాల్లో ఆశలు మరింత పెరిగాయి. త్రిశూలి–3ఏ సొరంగంలో ఇంకా పలువురు కార్మికులు చిక్కుకుని ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. వారి కోసం గాలింపు కొనసాగుతోంది. మొత్తం నేపాల్‌లోని పలు జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో సుమారు 900 మంది కార్మికులు గల్లంతైనట్లు, వారిలో వందలాది మంది సొరంగాల్లో చిక్కుకుని ఉండొచ్చని స్థానిక అధికారులు చెబుతున్నారు.

**నేపాల్‌ను కుదిపేసిన ప్రకృతి విపత్తు**

ఆగస్టు 26వ తేదీన నేపాల్–టిబెట్ సరిహద్దు ప్రాంతంలో హిమనదం కూలిపోవడం, దాని ప్రభావంతో మంచు, రాళ్లు, మట్టి భారీగా కిందికి రావడం వల్ల త్రిశూలి నదీ లోయలో తీవ్ర వరదలు సంభవించాయి. అనేక గ్రామాలు, రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తాజా నివేదికల ప్రకారం ఈ విపత్తులో నేపాల్‌లో మృతుల సంఖ్య 1,280 దాటింది, వేలాది మంది గల్లంతయ్యారు. ఇలాంటి ఘోర విపత్తు మధ్య.. తొమ్మిది రోజుల పాటు సొరంగంలో చిక్కుకుని ఇద్దరు ప్రాణాలతో బయటపడటం నిజంగా ఒక అద్భుతమే. ఇప్పుడు రక్షణ బృందాల దృష్టి సొరంగాల్లో ఇంకా ఎవరైనా సజీవంగా ఉన్నారా అనే దానిపైనే ఉంది. ఒక్కొక్క ప్రాణాన్ని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# పేదలకు గుడ్ న్యూస్.. 10 శాతం నూకలతో రేషన్ బియ్యం పంపిణీ..!



రాష్ట్రంలో సుమారు 4.35 కోట్ల మంది పేదలకు ప్రతి నెలా 2.31 లక్షల టన్నుల రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్క కిలో బియ్యానికి ప్రభుత్వానికి సగటున రూ.46 వరకు ఖర్చవుతోంది. అయితే చాలామంది కార్డుదారులు రేషన్ ద్వారా లభించే..రేషన్ బియ్యం నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు ఏపీ సర్కార్ కీలక చర్యలు చేపట్టింది. ఇకపై రేషన్ దుకాణాల ద్వారా గరిష్ఠంగా 10 శాతం నూకలు ఉన్న బియ్యాన్ని కార్డుదారులకు పంపిణీ చేయనున్నారు. సెప్టెంబరు 1 నుంచే 17 జిల్లాల్లో ఈ విధానం అమల్లోకి తీసుకువచ్చింది. వచ్చే నెలలో మరో 20 జిల్లాలకు విస్తరించనున్నారు. ఆ తర్వాత రెండు, మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ బియ్యం అందుబాటులోకి రానుంది.గతంలో 25 శాతం నూకలు..

**ఇప్పుడు 10 శాతానికి తగ్గింపు**

గతంలో రేషన్ బియ్యంలో దాదాపు 25 శాతం వరకు నూకలు ఉండేవి. అనంతరం సార్టెక్స్ విధానంలో 15 శాతం నూకలు ఉన్న బియ్యాన్ని సరఫరా చేశారు. ఇప్పుడు నాణ్యతను మరింత పెంచే ఉద్దేశంతో నూకల శాతాన్ని 10 శాతానికి తగ్గించారు. ఇప్పటికే పలు రేషన్ దుకాణాలకు కొత్త బియ్యం చేరింది. కొన్ని ప్రాంతాల్లో పంపిణీ కూడా ప్రారంభమైంది. అయితే గత నెలలో సరఫరా చేసిన 15 శాతం నూకలున్న బియ్యం నిల్వ ఉన్న దుకాణాల్లో ముందుగా వాటిని పంపిణీ చేస్తున్నారు. ఆ నిల్వలు పూర్తయిన తర్వాత 10 శాతం నూకలున్న కొత్త బియ్యాన్ని కార్డుదారులకు అందించనున్నారు

**స్టీమ్ రైస్ ఇచ్చేందుకు కూడా ప్రయత్నాలు**

రేషన్ దుకాణాల ద్వారా భవిష్యత్తులో స్టీమ్ బియ్యం పంపిణీ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందుకోసం కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ అనుమతి కోరుతూ కమిషనర్ కన్నబాబు లేఖ రాశారు. కేంద్రం నుంచి అనుమతి లభిస్తే 10 శాతం నూకల పరిమితితో కూడిన స్టీమ్ రైస్‌ను కూడా రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం మార్కెట్లో వివిధ బ్రాండ్ల పేర్లతో విక్రయించే బియ్యంలో ఎక్కువ భాగం స్టీమ్ రైస్ ఉండగా, కొన్ని రకాల బియ్యం కిలో రూ.70 వరకు విక్రయమవుతున్నాయిరేషన్ బియ్యాన్ని అమ్మకుండా ఉండేలా.. రాష్ట్రంలో సుమారు 4.35 కోట్ల మంది పేదలకు ప్రతి నెలా 2.31 లక్షల టన్నుల రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్క కిలో బియ్యానికి ప్రభుత్వానికి సగటున రూ.46 వరకు ఖర్చవుతోంది. అయితే చాలామంది కార్డుదారులు రేషన్ ద్వారా లభించే బియ్యాన్ని తమ అవసరాలకు వినియోగించకుండా వ్యాపారులకు విక్రయిస్తున్నారనే అభిప్రాయం ప్రభుత్వానికి ఉంది. ఆ తర్వాత ఇంటి అవసరాల కోసం మార్కెట్‌లో ఇతర బ్రాండ్ల బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు.ఈ పరిస్థితిని మార్చేందుకు రేషన్ బియ్యం నాణ్యతను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. నూకలు తగ్గించడంతోపాటు స్టీమ్ రైస్ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రేషన్ బియ్యాన్ని కార్డుదారులు నేరుగా వినియోగించేలా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.

**క్యూఆర్ కోడ్‌తో బస్తాల సరఫరా**

10 శాతం నూకలతో కూడిన కొత్త రేషన్ బియ్యాన్ని క్యూఆర్ కోడ్ ఉన్న బస్తాల్లో సరఫరా చేస్తున్నారు. దీని ద్వారా బియ్యం సరఫరా, పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 29,844 రేషన్ దుకాణాలు ఉన్నాయి. అన్ని జిల్లాల్లో కొత్త రకం బియ్యం పంపిణీ పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చిన తర్వాత రేషన్ బియ్యం నాణ్యతలో గణనీయమైన మార్పు కనిపించే అవకాశం ఉంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# కాంగ్రెస్ సర్కార్ మేడలు వంచి ఆసరా పింఛన్ లు రెట్టింపు చేయిస్తాం

**-బీబీ పేటలో గులాబీ మయంగా మార్చిన బీఆర్ఎస్ శ్రేణులు**
**-నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు**
**-కామారెడ్డిమాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**

కామారెడ్డి ,సెప్టెంబర్ 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో గత ఎన్నికలలో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి పింఛన్ల వ్యవహారంలో చేతగాని ప్రభుత్వంగా రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలో కొనసాగుతుందని మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. ఆసరా పింఛన్లు మహిళలు, వృద్ధులు, వికలాంగుల సదస్సులో భాగంగా వంట వార్పులో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. రేవంత్ రెడ్డి సర్కార్ 6 ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల దగా తో ప్రజలను వంచిందని విమర్శించారు. వెయ్యి రోజుల దగపై పార్టీ ఆధ్వర్యంలో బీబీపేట్ మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఎమ్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,పెన్షన్లు, ఉద్యోగాలు ,సాగునీటి రంగం, విద్యుత్, నిరుద్యోగం యూరియా యాప్, ప్రతి రంగంలో ప్రజలకు పెడుతున్న ఇబ్బందులను దుయ్యబడ్డారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీల ప్రజలను బూరిడీ కొట్టించే, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానాలు మరిచి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రైతులకు ఆగస్టు నుండి ప్రమాద బీమా ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయలేని చేతకాని ప్రభుత్వం అని, ప్రజలను, రైతులను మోసపూరిత మాటల హామీలను ఇస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ, బిజెపిలను ఓడించడానికి, బీ ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలదీస్తూ పార్టీ ఆదేశాల మేరకు రోజుకో నిరసనను అనుసరించి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు నల్లవెల్లి అశోక్, జూకంటి మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాలమణి, గంధ్ర మధుసూదన్ రావు, బాయికాడి బాలయ్య, కుంచాల శేఖర్, జోక్ ఆంటి ప్రభాకర్, బాలరాజ్



గౌడ్, కౌన్సిలర్ ఎరుగంటి స్వప్న, ఆఫ్టర్ ,శ్రీనివాసరావు, కామారెడ్డి వైస్ చైర్ పర్సన్ కాసాగ్రా గోదావరి, కుంభాల రవి, మన్సూర్,జెర్సీ నర్సింలు,మామిళ్ల లక్ష్మణ్, గిరిగంటి లక్ష్మణ్,స్వప్న, పిట్ల వేణు. కృష్ణాజిరావు, మాసుల లక్ష్మీనారాయణ, పార్టీ ప్రతినిధి బలవంతరావు మాచారెడ్డి దోమకొండ బీబీపేట రాజంపేట కామారెడ్డి భిక్కనూర్ మండలాల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలోనే పంచాయతీ కార్యాలయం

**-భూమితో తన కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు: సర్పంచ్ వీరేశలింగం**
**-రెవెన్యూ అధికారుల పంచనామా, రికార్డుల ఆధారంగానే నిర్మాణం చేపడుతున్నామని వెల్లడి**

(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 4 బొంరాస్‌పేట్:

గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం ప్రభుత్వ భూమేనని, తనకు గానీ తన కుటుంబ సభ్యులకు గానీ ఆ భూమితో ఎలాంటి సంబంధం లేదని బొంరాస్‌పేట్ గ్రామ సర్పంచ్ వీరేశలింగం స్పష్టం చేశారు. తనపై, గ్రామ పంచాయతీపై కొందరు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొన్నారు. ఉప్పరి జగదీష్, ఆయన కుటుంబ సభ్యులను తాను బెదిరించలేదని, వారితో తనకు ఎలాంటి వ్యక్తిగత విభేదాలు, అభిప్రాయ భేదాలు లేవని సర్పంచ్ తెలిపారు. తనపై, గ్రామ పంచాయతీపై, సంబంధిత కాంట్రాక్టర్‌పై అనవసరమైన ఆరోపణలు చేస్తూ పలు పత్రికల్లో ప్రచురితమైన వార్తలు వాస్తవం కాదని పేర్కొన్నారు. తాను ఎలాంటి బెదిరింపులకు పాల్పడలేదని, తమపైనే దూషణలు, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 2026 ఆగస్టు 14న రెవెన్యూ అధికారులు సంబంధిత స్థలంలో పంచనామా నిర్వహించారని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ ప్రభుత్వ ఆధీనంలోని పీహెచ్‌సీ సబ్ సెంటర్ ఉన్నట్లు గుర్తించారని పేర్కొన్నారు. సదరు పీహెచ్‌సీ భవనం 1973లో నిర్మించబడిందని, ఇప్పటికీ అక్కడ అందుబాటులో ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ప్రజల సమక్షంలో పంచనామా నిర్వహించి, స్థలానికి సంబంధించిన దిక్కులు, అక్షాంశ రేఖాంశాలతో పాటు సంబంధిత ఆధారాలను గ్రామ పంచాయతీకి అందజేసినట్లు వివరించారు. అదే స్థలంలో ప్రస్తుతం మరో భవనం కూడా నిర్మించబడి ఉందని, అది వికలాంగుల జ్ఞాన వికాస కేంద్రంగా ఉందని తెలిపారు. దాని వెనుక ప్రభుత్వానికి సంబంధించిన బాత్‌రూమ్‌లు కూడా నిర్మితమై ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే సంబంధిత స్థలానికి సంబంధించిన భూమి వివరాలను అధికారులు పరిశీలించినట్లు తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 113/1లో 1.31, 114/1లో 1.38, 115/1/1లో 0.30, 116/1లో 0.10, 117/1లో 1.14, 118/1లో 1.06, 119/1లో 0.38 గుంటలుగా భూమి వివరాలు ఉన్నాయని తెలిపారు. మొత్తం 8.07 ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ భూమికి సంబంధించిన ఖాతా నంబర్లలో 20001601, 1608, 1608, 1608, 



1606, 1601 తదితర వివరాలు ఉన్నాయని, మొత్తం 8 ఎకరాలకు పైగా భూమి ఉన్నట్లు రెవెన్యూ సంబంధిత ఆధారాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ భూమి ప్రభుత్వానికి సంబంధించినదనే విషయం అధికారుల పరిశీలనలో వెల్లడైందని సర్పంచ్ పేర్కొన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులను, ప్రజా ప్రతినిధులను బెదిరించడం సరికాదని అన్నారు. ఇట్టి విషయంపై పోలీస్ స్టేషన్‌లో పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదైనట్లు తెలిపారు. ఉప్పరి జగదీష్, ఆయన కుటుంబ సభ్యులకు 0.08 గుంటల భూమి ఉందని, దానికి సంబంధించి వారు తమ వద్దకు వెళ్లినట్లు చెబుతున్నారని సర్పంచ్ పేర్కొన్నారు. అయితే వారిని భయపెట్టేందుకు తాను ప్రయత్నించానని, అధికారులతో కలిసి చర్యలు చేపడుతున్నానని చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీకి పీహెచ్‌సీ భవనాన్ని బదిలీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎంఅండ్‌హెచ్‌ఓకు చెందిన వైద్యాధికారి సదాశివకుమార్ వచ్చి పరిశీలన చేసినట్లు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న పీహెచ్‌సీ భవనాన్ని గ్రామ పంచాయతీకి బదిలీ చేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదని అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి గ్రామ పంచాయతీకి పాత గ్రంథాలయ భవనం ఇవ్వడం జరిగిందని, దానికి బదులుగా పీహెచ్‌సీ సబ్ సెంటర్ స్థలాన్ని బొంరాస్‌పేట్ నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పరిశీలన సందర్భంగా సంబంధిత అధికారులతో పాటు జిల్లా అడిషనల్ కలెక్టర్ కూడా పాల్గొన్నట్లు సర్పంచ్ వివరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు తీసుకున్నామని, గ్రామ ప్రజల అభీష్టం మేరకు చౌరస్తా వద్ద కార్యాలయం ఉంటే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని గ్రామ సభ ద్వారా ఆమోదించి తీర్మానం చేసినట్లు తెలిపారు. గ్రామ



పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన స్థలంతో తన కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని సర్పంచ్ స్పష్టం చేశారు. అందులో తన కుటుంబానికి సంబంధించిన నిర్మాణాలు, వ్యక్తిగత లాభాలు, ప్రైవేట్ ఆస్తులు ఏవీ లేవని, సదరు స్థలం మొత్తం ప్రభుత్వానికే చెందుతుందని పేర్కొన్నారు. గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో కొందరు ఆ పనులను అడ్డుకుంటున్నారని సర్పంచ్ ఆరోపించారు. ప్రభుత్వ భూమి, పాఠశాల, ఇతర ప్రభుత్వ ఆస్తుల విషయంలోనూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించడం సరికాదని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులకు అందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ రికార్డులు, రెవెన్యూ అధికారుల పంచనామా, సంబంధిత శాఖల పరిశీలన, గ్రామ సభ తీర్మానం ఆధారంగానే నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ వీరేశలింగం తెలిపారు. తనపై వస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని, ప్రభుత్వ భూమిలోనే పంచాయతీ కార్యాలయ నిర్మాణం జరుగుతోందని వార్డు సభ్యులు బ్యాగరి సమయ్య, తలారి షేకర్, చౌదర్పల్లి పండు, పెద్ద హన్మయ్య, బ్యాగరి అనంతయ్య, కొడలి హనుమయ్య, కషప్ప, రాములు, నర్సింలు, చౌదర్పల్లి అనంతయ్య , పెద్ద మల్లేశం, పొట్ట గోపాల్, బ్యాగరి రాములు,రమేష్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**-అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 4:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, ప్రజా నాయకులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సోదర, సోదరీమణులకు మరియు ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మిర్యాలగూడలో యాదవ సంఘ భవన నిర్మాణం కోసం రూ. 15లక్షల నిధులను మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. యాదవ సంఘం అభివృద్ధి, సంక్షేమం కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. శ్రీకృష్ణుడి జీవితం ధర్మం, న్యాయం, సత్యం మరియు సమాజ శ్రేయస్సుకు ప్రతీక అని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు..అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకల్లో మట్టపల్లి సైదయ్య యాదవ్, చిర్ర మల్లయ్య యాదవ్, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, జడ రాములు, దారం మల్లేష్ యాదవ్, ఎర్రయ్య ,జంగా లక్ష్మణ్, కంచుగట్ల లింగయ్య, పగిడి రామలింగయ్య యాదవ్, యాదవ సంఘం నాయకులు, ప్రతినిధులు, సభ్యులు, మహిళలు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణం వందే...జగద్గురు

**-ముధోల్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమ**



ముధోల్:04సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కృష్ణం వందే జగద్గురు అంటూ భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద శ్రీకృష్ణుని చిత్రపటానికి ప్రజలను చేసి శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలో చిన్నారులు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో పాటు యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలను చేసి జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామంలో ఎక్కడ చూసిన పండుగ వాతావరణం నెలకొంది.

# శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రావణ మహాలక్ష్మి అలంకరణలో గాయత్రీ అమ్మవారు

**-దమ్మపేట పంచాయతీ మహిళా సిబ్బందిని ఆశ్రమంకు ఆహ్వానించి తాంబూలం ఇచ్చి దైవానుగ్రహం కలగాలి అని ఆశీర్వదించిన ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ ప్రేమ్ సుస్థిర దంపతులు**

తెలంగాణ పత్రిక/దమ్మపేట(సెప్టెంబర్ 04)

దమ్మపేట మండల కేంద్రంలో గల శ్రీ గాయత్రీ ఆశ్రమం నందు గాయత్రీ అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా భక్తులకు మనశ్శాంతి, జ్ఞానం, విద్య లభిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం ఉంది. శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా శ్రావణ 4 వ శుక్రవారము కావున గాయత్రీ అమ్మవారిని మట్టి గాజులతో శ్రావణ మహాలక్ష్మిగా అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దమ్మపేట పరిసర గ్రామాల నుండి వచ్చిన భక్తులతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గాయత్రీ ఆశ్రమ నిర్వాహకులు, ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర గురూజీ, రమణి దంపతులు గాయత్రీ దేవి అమ్మవారి వాయనము చీర, తాంబులము, గాజులు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి ఇచ్చి మీరు, మీ కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ జ్ఞానస్వరూపిణి మీ అందరికీ ఆయురారోగ్యాలను, సద్బుద్ధిని, ప్రశాంతతను ప్రసాదించాలని దీవించారు. ఈ సందర్భంగా ప్రేమ్ సుస్థిర గురూజీ మాట్లాడుతూ జ్ఞానానికి ప్రతీక అయిన గాయత్రీ దేవిని ఐశ్వర్య ప్రదాత అయిన మహాలక్ష్మి రూపంలో పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయి అన్నారు. ప్రతీ పండుగకు ఆశ్రమము నందు సామాజిక సేవా కార్యక్రమం నిర్వహిస్తూ సమాజ శ్రేయస్సుకు, పేదరిక నిర్మూలనకు మరియు మానవతా విలువలను పెంపొందించలని ఉద్దేశ్యంతో నేడు పంచాయతీ సిబ్బందిని ఆశ్రమంకు ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది అని, వారు నిరంతరం గ్రామ స్వచ్ఛతను పరిరక్షిస్తూ, పారిశుధ్య పనులను నిర్వహిస్తూ, మొక్కలను పెంచుతూ, ప్రజల వద్ద నుండి చెత్త సేకరిస్తూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బంది



మెచ్చుకున్నారు.. ఈ సందర్భంగా ఆశ్రమంకు సహాయ సహకారాలు అందిస్తున్న సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి, పాలకవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సేవకులు, గాయత్రి పుత్రికలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## సీఎం పర్యటన వేళ బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు



(తెలంగాణ పత్రిక) బొంరాస్‌పేట్:
సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ పర్యటన నేపథ్యంలో బొంరాస్‌పేట్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ అరెస్టులు చేసినట్లు సమాచారం. బీఆర్ఎస్ నాయకుల వివరాల ప్రకారం.. బీసీ సెల్ మండల అధ్యక్షుడు రవి గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రవణ్ గౌడ్, సలీం, సర్పంచ్ బాలు నాయక్‌లను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పర్యటన సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు బొంరాస్‌పేట్ మండలంలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది. అయితే తమ పార్టీ నాయకులను ఎలాంటి కారణం లేకుండా ముందస్తుగా అరెస్టు చేశారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే స్వేచ్ఛ ఉండాలని వారు అన్నారు.

## కల్వకుర్తిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





తెలంగాణ పత్రిక (కల్వకుర్తి) సెప్టెంబర్ 04
కల్వకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు.శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు శ్రీకృష్ణుడి విగ్రహాలకు పూలమాలలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలో అలంకరించి వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలు ప్రాంతాల్లో భజనలు, భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణుని లీలలను స్మరించుకుంటూ భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలతో మండలంలోని గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ఆటో కార్మికుడికి జగిత్యాల బజాజ్ ఆటో షోరూం ఆర్థిక సాయం



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 4 జగిత్యాల జిల్లా ప్రతినిధి
గత నెల రోజుల క్రితం ఆటోతో యాక్సిడెంట్ అయి కాలు విరిగినటువంటి టీఆర్ నగర్ కి చెందిన ఆరిఫ్ కి చేయుతగా ఓం నగేంద్ర ఆటోమొబైల్స్ బజాజ్ షోరూం ఎండీ అన్నది మాధవరెడ్డి వరి తరపున 10.000 రూపాల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.దవెంట చింత సుదీర్,షేక్ రహీమ్,మేనేజర్ రవి , సుజాత , నారాయణ, సందీప్, బజాజ్ షోరూశీ స్టాఫ్ పాల్గొన్నారు

## దమ్మపేట లో కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై సంబురాలు



తెలంగాణ పత్రిక/దమ్మపేట(సెప్టెంబర్ 04)
తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దమ్మపేట మండల కేంద్రంలో స్థానిక వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు కేకు తినిపించుకుంటూ జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్ అంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, అర్హులైన పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ. 2 లక్షల వరకు పంట రుణాల మాఫీ అమలు, రైతులకు పెట్టుబడి సాయం కింద ఆర్థిక సహాయం, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, వైద్య ఖర్చుల కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు పెంపు, రేషన్ కార్డుల పక్రియ నిరంతర జారీ, గ్రామాల్లో మౌళిక వసతులు, ప్రభుత్వ ఉద్యోగాల అవకాశం కల్పన తదితర కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాల వివరాలు వెల్లడించారు. దమ్మపేట మండల కేంద్రంలో శుక్రవారం బి.ఆర్.ఎస్ నాయకులు మంత్రి సతీమణి పై చేసిన బి.ఆర్.ఎస్ కు పంచాయతీ ఎన్నికలలో ఓటు వేయమన్న ఆరోపణ అవాస్తవము అని, రాజకీయాలకు దూరంగా ఉండి, సంబంధం లేని మహిళ పై దుష్ప్రచారం చేయడం సిగ్గు చేటు అని దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాసాని నాగప్రసాద్ ఖండించారు. జై భట్టి, జై తుమ్మల, జై పొంగులేటి, జై జారే అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో పగడాల రాంబాబు, కే.వి. సత్యనారాయణ, చిన్నశెట్టి యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు, చిన్నశెట్టి చిట్టిబాబు, గోపి, వనమాల శ్రీనివాసరావు, పగడాల కృష్ణారావు, దేవయ్య, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, వేముల శ్రీను, గట్ల సర్వేశ్వరరావు, నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, ఎస్.కే రషీద్, రఫీ, జెట్టి వెంకటేశ్వరరావు, సుధాపల్లి నాగరాజు, అన్నవరపు నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించిన సిరిసిల్ల విజ్ఞాన్ హై స్కూల్




తెలంగాణ పత్రిక ప్రతినిధి
సిరిసిల్ల స్థానిక విజ్ఞాన్ హై స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం చిన్నారుల కేరింతలు, భక్తిగీతాలతో సాక్షాత్తు గోకులంగా, బృందావనంగా మారింది. వేడుకల్లో భాగంగా పాఠశాలకు చెందిన 300లకు పైగా విద్యార్థులు శ్రీకృష్ణులు, రాధ, గోపికల వేషధారణలతో ముస్తాబై అందరినీ ఎంతగానో అలరించారు. చిన్నారులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు, శ్రీకృష్ణుడి బాల్య లీలల నాటికలు ఆహూతులను కట్టిపడేశాయి. అనంతరం విద్యార్థుల కేరింతల మధ్య నిర్వహించిన ఉట్టికొట్టే (దహీ హండీ) కార్యక్రమం ఈ వేడుకలన్నింటికీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ గద గణేష్ మరియు కే. సురేందర్ మాట్లాడుతూ... శ్రీకృష్ణుడి జీవితం ధర్మాన్ని, కర్తవ్యాన్ని, ప్రేమను బోధిస్తుందని తెలిపారు. నేటి బాలలు ఆయన బోధించిన ఆదర్శాలను తమ జీవితంలో అలవర్చుకోవాలని సూచించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేసేందుకే ఇటువంటి ఉత్సవాలను పాఠశాలలో ఘనంగా నిర్వహిసున్నామని వారు పేర్కొన్నారు. కార్యక్రమ ముగింపులో ఉట్టిని పగలగొట్టిన విద్యార్థులందరికీ ప్రసాద వితరణ జరిగింది. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన భూమేష్ గారు, వేణుగోపాల్ గారు, అలాగే విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం








# ఆర్.ఎం.పి కారుపై పోలీస్ స్టిక్కర్ చోద్యం చూస్తున్న అధికారులు










**జగిత్యాల, సెప్టెంబర్ 4 (తెలంగాణ పత్రిక):**
జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో కొన్ని నెలలుగా ఎలాంటి పోలీస్ ఉద్యోగం లేకుండ కారుపై పోలీస్ స్టిక్కర్ వేసుకొని ఒక ఆర్ఎంపి మేడిపల్లి జగిత్యాల కరీంనగర్ ప్రాంతాలకు వెళ్తూ ఉన్న కారుపై మండలంలో చర్చ జరుగు తుంది. వివరాల్లోకెళ్తే మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన మెదిని గంగాధర్ ఒక వ్యక్తి తన పేరుపై ఉన్న కారుకు పోలీస్ సింబల్ వేయడం మండలంలో చర్చకు దారి తీసింది. కారు నెంబర్ ఏపి 15ఏఎఫ్ 3033 పైన వేసిన ఫైన్లు చాలాను కూడ గంగాధర్ పేరు మీద ఉండడం చూస్తేనే నకిలీ కారు అని తెలుస్తుంది. గంగాధర్ ఆర్ఎంపీ డాక్టర్ గా కట్లకుంట గ్రామంలో గ్రామ పంచాయతీ ఎదురుగా రూము తీసుకొని వైద్యశ్రీ నిర్వహిస్తున్నారు. తన పేరుపై కారు కొని కారు వెనుక పోలీస్ స్టిక్కర్ వేసి ముందు భాగంలో ప్లస్ సింబల్ వేసి మండలంలో ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కొరుతున్నారని అర్హత లేని వారు కూడ పోలీస్ సింబల్ వేసుకోవచ్చా అంటూ మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనైనా నకిలీ పోలీసు వాహనాల కారును అరికట్టి వాటిపై స్టిక్కర్లను తొలగించాలని మేడిపల్లి మండల ప్రజలు కోరుతున్నారు. అలాగే జగిత్యాల కు చెందిన ఒక వ్యక్తి వద్ద కూడ ప్రెస్ స్టిక్కర్ వేసుకుని చలామణి అవుతున్నట్టు సమాచారం.

# కోటగిరి వివేకానంద స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు

**-రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో**
**-కృష్ణుడు, రాధ వేషధారణలో చిన్నారులు**

**కోటగిరి తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 4:**
కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద పాఠశాలలోని కృష్ణ అష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా ఉత్తరకాశి నుండి వచ్చిన మాతాజీ పూర్వజానంద హాజరై భక్తిభావం, ఆనందోత్సాహాల నడుమ కృష్ణాష్టమి వేడుకలను రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో పాఠశాలలోని ఉపాధ్యాయ బృందానికి చిన్నారుల తల్లిదండ్రులకు అలరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.విద్యార్థినిలు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు పాఠశాల ఆవరణలో శ్రీకృష్ణష్టమిని పురస్కరించుకొని పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులకు శ్రీకృష్ణుడి జీవితం, బోధనలు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యాన్ని వివరించారు. ఈ



సందర్భంగా రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు గోగినేని శివ శ్రీనివాస్ మాట్లాడుతూ.... పండుగల ద్వారా చిన్నారుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవచ్చని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు గోగినేని శివ శ్రీనివాస్ రజిని గోగినేని హనుమంతరావు నాగశ్రీ నితిన్ చంద్ర పాఠశాల అధ్యపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా సర్ప, మన్యు, గరుడ సూక్త యాగం





**-అంజనాద్రిగా అభివృద్ధి చేయాలన్న సంకల్పం**
**-రెండో రోజు భారీగా తరలివచ్చిన భక్తులు**

**నంగునూరు, సెప్టెంబర్ 4(తెలంగాణ పత్రిక);**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి, భాష గూడెం, కోనాయిపల్లి, కొండపాక మండలం బందారం గ్రామాల సరిహద్దులో తిమ్మాయిపల్లి పంచాయతీ పరిధి లోని అంజనాద్రిలో వెలిసిన ప్రాచీన చింత గుట్ట శ్రీ గరుడాంజనేయ స్వామి ఆలయంలో ఆధ్యా త్మిక కార్యక్రమాలు వైభవంగా కొనసాగు తున్నాయి. యాగ మహోత్సవంలో భాగంగా శు క్రవారం రెండో రోజు అహో రాత్రి సర్ప సూక్త, మన్యు సూక్త, గరుడ సూక్త యాగం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మూర్తి బ్రహ్మశ్రీ జంధ్యాల రాజేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో వేద పండితులు యాగ క్రతువులను నిష్ఠతో నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య హోమ కార్యక్రమాలు జరిగాయి. దీంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. ఆలయ ధర్మకర్తలు బెజుగం నర్మద, రవీంద్ర ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, యజ్ఞ హోమాలు నిర్వహించారు. లోక కల్యాణం, ప్రజల సుఖసంతోషాలు, భక్తుల క్షేమాన్ని ఆకాంక్షిస్తూ యాగాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. గరుడాంజనేయ స్వామి ఆలయానికి ఉన్న ప్రాచీన, చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రత్యేక యాగాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సాయి గణేష్ శర్మ అవధాని తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాన్ని అంజనాద్రిగా అభివృద్ధి చేయాలన్న సంకల్పం ఉందన్నారు. ఈ ప్రాంతానికి పురాతన కాలం నుంచే ప్రత్యేక ఆధ్యాత్మిక నేపథ్యం ఉందని వేద పండితులు పేర్కొంటున్నారని తెలిపారు. మహర్షుల సంచారం, యజ్ఞయాగాలు, పూజా కార్యక్రమాలతో ఈ ప్రాంతానికి విశిష్టత ఏర్పడిందన్నారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ధర్మకర్తలు తెలిపారు. ఈ ప్రాంతాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రెండో రోజు యాగ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. యాగశాలలో జరుగుతున్న హోమ కార్యక్రమాలను భక్తులు భక్తిశ్రద్ధలతో వీక్షించారు. అనంతరం తీర్థప్రసా దాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధితో పాటు ప్రాచీన ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.



# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు కు నిరసనగా వంట వార్పు



**తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 4 కరీంనగర్ :**
కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వెయ్యి రోజులు అవుతున్న ఎన్నికల ముందు ఇచ్చిన ఏఒక్క హామీలను కూడా నెరవేర్చలేదని నిరసిస్తూ కెసిఆర్ సూచన మేరకు భారత రాష్ట్ర సమితి కరీంనగర్ జిల్లా శాఖా అద్వర్యం లో స్థానిక కలెక్టరేట్ ముందు మహిళలు కార్యకర్తలు వంట వార్పు చేస్తూ నిరసన చేపట్టారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గ వచ్చిన మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్ ,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకార్ లు మాట్లాడుతూ ప్రజల అదృష్టవశాత్తు కాంగ్రెస్ పార్టీలో ఒక్కొక్క వికెట్ పడిపోతుందని ,కాంగ్రెస్ పార్టీ మంత్రి వర్గం లో ఉన్న ఒక ప్రముఖ నాయకురాలు రాజీనామా చేయలేదని బర్త్ రఫ్ చేశారని అన్నారు .కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలసి పని చేసే ఒక స్పష్టమైన విశ్వసాన్ని కోల్పోయిందని అన్నారు కాంగ్రెస్ మంత్రి వర్గం లో ఒక్కరిద్దరే లబ్ది పొందుతున్నారని ,మిగితా మంత్రులు కొంతమంది ఎమ్మెల్యేలు అసంతృప్తి తోనే ఉన్నట్టు కొండా సురేఖ చెప్పిందని గుర్తు చేశారు .ఈ రాజకీయ పరిణామాలు చూస్తుంటే వచ్చే ఎనిమిది వందల రోజులు కూడా ఈ ప్రభుత్వం ఉండేలా లేదని అన్నారు . ఈ ప్రభుత్వాన్ని నడిపే శక్తి రేవంత్ రెడ్డి రోజు రోజుకు కోల్పోతున్నాడని వ్యాఖ్యానించాడు .ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు నెరవేర్చ లేని హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో విఫలమైందని ఆరోపించారు .ఇంటర్ ,డిగ్రీ విద్యార్థినిలకు స్కూటీ లు ఇస్తామన్న హామీ ఏమైందని ,తయారీ కేంద్రం లో స్కూటీ లో దొరకడం లేదా అని ప్రశ్నించారు ఉద్యోగం లేదని బాధపడుతున్న మహిళలకు ప్రతి నెల మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న ఇరవై ఐదు వందల రూపాయలు ఎంత మందికి ఇచ్చారని ఆరోపించారు బిఆర్ ఎస్ ప్రవేశ పెట్టిన కల్యాణ లక్ష్మి పథకం పోయిందని కాంగ్రెస్ ఇస్తామన్న తులం బంగారం ఎక్కడ ,ఎంత మందికి కొనిఇచ్చారని ప్రశ్నించారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల పై కొంత మంది మంత్రులు ఎమ్మెల్యేలు బాండ్ పేపర్లు సైతం రాసి ఇచ్చారని గుర్తు చేశారు ఆ బాండ్ పేపర్లు అన్ని సజీవ సాక్ష్యాలు గా ఉన్నాయని అన్నారు.

# జన్మదినం సందర్భంగా నిత్యావసర సరుకులు అందజేత



**ధర్మఘంట, సెప్టెంబర్ 04 తెలంగాణ పత్రిక:**
పట్టణంలోని పాలచెట్టు ఏరియా డబుల్ బెడ్రూమ్ కాలనీకి చెందిన చంటి రమేష్,మల్లేశ్వరి దంపతులు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు.వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.కుటుంబానికి ఆధారంగా ఉన్న తల్లిదండ్రులు ఇద్దరూ మృతి చెందడంతో పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వృత్తిరీత్యా లేబర్ పనులు చేసుకుంటూ జీవనం సాగించిన ఈ కుటుంబ పరిస్థితిని స్థానికులు,ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ దృష్టికి తీసుకువెళ్లగా దీంతో సొసైటీ సభ్యులు వెంటనే స్పందించి,మహమ్మద్ ఆబిద్ ని సంప్రదించి కుటుంబ పరిస్థితిని వివరించారు. ఈ విషయం తెలుసుకున్న మహమ్మద్ ఆబిద్ తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించేందుకు ముందుకు వచ్చారు.ఇందులో భాగంగా ఆ ఇద్దరు పిల్లల కుటుంబానికి నిత్యవసర సరుకులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ మంచిర్యాల్ జిల్లా అధ్యక్షుడు నందిపాటి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. చంటి రమేష్,మల్లేశ్వరి దంపతుల పిల్లలకు రానున్న రోజుల్లో చదువు విషయంలో గానీ,ఇతర అవసరాల్లో గానీ ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మీ పరిసరాల్లో ఎవరైనా ఆపదలో ఉన్నా లేదా సహాయం అవసరమైనా మా దృష్టికి తీసుకురావాలని మా వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. తన పుట్టినరోజును వేడుకలకు పరిమితం చేయకుండా సమాజ సేవకు అంకితం చేసి,నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన మహమ్మద్ ఆబిద్ కి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పృధ్వి, మధు,ఎండి.జావిద్ పాషా,శ్రీనివాస్,మామిడి అజయ్ తదితరులు పాల్గొన్నారు.